www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily

హైదరాబాద్, సంపుటి : 5 సంచిక: 16 సోమవారం 9-2-2026 ఎడిటర్ : చెంగపొంగు సైదులు పేజీలు : 6 వేల : 5

Published from Khammam,Circulated by Hyderabad, Karimnagar, adilabad, Nizamabad, Warangal, Nalgonda, Mahabubnagar, Khammam

ప్రజాభివృద్ధి కెరటం కాంగ్రెస్ పార్టీ



3లో..

కార్పోరేషన్ సమగ్రాభివృద్ధి

సిపిఐతోనే సాధ్యం



3లో

# కొత్త జిల్లాలు రావు ఉన్న జిల్లాలు పోవు



## సింగరేణి కార్మికులకు నష్టం కలిగించే నిర్ణయాలు తీసుకోం

### బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న దేవాలయాలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం: సీఎం రేవంత్

కిషన్‌రెడ్డి కల్వకుంట్ల కిషన్‌రావుగా మారి కేసీఆర్, కేటీఆర్ అరెస్టును ఆపుతున్నారు. కేసీఆర్‌ను అరెస్టు చేయడానికి నేను ముఖ్యమంత్రినా అని కిషన్‌రెడ్డి చెప్తున్నారు. సర్వం త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని సీబీఐ, ఈడీ కేసులతో అవమానిస్తున్నారు. ఈడీ, సీబీఐ కేసులతో రాహుల్‌గాంధీని వేధిస్తున్నారు. కాళేశ్వరంలో అవినీతి చేసిన కేసీఆర్‌ను ఎందుకు అరెస్టు చేయడంలేదు. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్‌ను కాపాడుతున్నది మీరు కాదా? కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును అరెస్టు చేసే వరకు కిషన్‌రెడ్డి కిషన్‌రావే. కేసీఆర్‌కు దొంగ పుత్రుడు కేటీఆర్ దత్త పుత్రుడు కిషన్‌రెడ్డి. ఫోన్ ట్యాపింగ్‌తో బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు దండుకున్నారు. బీఆర్ఎస్ అంటే బ్లాక్‌మెయిల్ రాజకీయ సమితి." - సీఎం రేవంత్ రెడ్డి,

- కేసీఆర్, కేటీఆర్‌ను కాపాడుతున్నది కిషన్‌రెడ్డి కాదా?
- బీఆర్ఎస్ పాపాల ఊబిలో కూరుకుపోయింది
- టెలిఫోన్ ట్యాపింగ్ తో వందల కోట్లు దోచుకున్నారు
- బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బొమ్మ, బొరుసు లాంటివి
- వారి మాటలు నమ్మితే ఆగమవుతాం
- చెల్పూర్ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,

భూపాలపల్లి జిల్లాను కాంగ్రెస్ రద్దు చేస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న సీఎం రేవంత్‌రెడ్డి ఉన్న మిగతా 2లో..





# ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్ దగ్ధంపై దుష్ప్రచారం ఆపండి

- సాక్ష్యాలు ఏసీబీకోర్టులో భద్రంగా ఉన్నాయి
- ఛార్జీషీట్ పూర్తయ్యాక ల్యాబ్‌లో ఎందుకుంటాయి?
- ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదంపై సంస్థ డైరెక్టర్ జనరల్ శిఖా గోయల్ వివరణ





హైదరాబాద్ : నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఎలాంటి డేటా నష్టపోలేదని, ఒకవేళ మావద్ద లేకపోయినా కోర్టు వద్ద ఉన్నాయని ఎఫ్ఎస్ఎల్ డైరక్టర్ జనరల్ శిఖా గోయల్ తెలిపారు. అగ్ని ప్రమాద ఘటనకు సంబంధించిన వివరాలను ఆదివారం మీడియాకు వెల్లడించారు. ఉదయం ఎఫ్ఎస్ఎల్ లో అగ్నిప్రమాదం జరిగిందని, ఎఫ్ఎస్ఎల్ ఉద్యోగి సాయి కృష్ణ సీఐ శ్రీనివాస్ రెడ్డికి సమాచారం అందించారని చెప్పారు. ఘటన స్థలానికి 10.30 నిమిషాలకు అగ్నిమా పక సిబ్బంది చేరుకున్నారని, 1.30 నిమిషాలకు మంటలు అదుపులోకి వచ్చాయన్నారు. మంటలు క్రమంగా ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్, ట్రైనింగ్ హాల్‌కు వ్యాపించాయని తెలిపారు. అనాలసిస్ డాక్యుమెంట్‌లో కొన్ని ఫైల్స్ దగ్ధమయ్యాయని, వాటిని గుర్తించే పని కొనసాగుతోందన్నారు. 2015 సంవత్సరంలో ఏసీబీకి సంబంధించిన కేసు 16 మెటీరియల్స్ ధ్వంసం అయ్యాయని తెలిపారు. కేసుకు సంబంధించిన మెటీరియల్స్ 2021లో ఏసీబీ కోర్టుకు పొందుపరిచామని స్పష్టం చేశారు. ఓటుకు నోటు కేసులో రిపోర్టులను ఆల్రెడీ ఏసీబీకి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ ఇచ్చిందని వెల్లడించారు. ఆధారాలు కాలిపోయినా ఏసీబీ దగ్గర ఉన్నాయని ఎఫ్ఎస్ఎల్ డైరెక్టర్ షికా గోయల్ తెలిపారు. కేసు యధావిధిగా నడుస్తుందన్నారు. అలాగే 2024 సంవత్సరంలో పంజాగుట్ట పోలీసు స్టేషన్‌కి సంబంధించిన ఫోన్ ట్యాపింగ్ కేసు 136 మెటీరియల్స్ ఎఫఎసఎల్‌కి వచ్చాయి అని, మిగతా మెటీరియల్ అసిస్ట్ చేశాం అని, మిగతా 2లో..

## ల్యాబ్ అగ్నిప్రమాదంపై కేటీఆర్ అనుమానాలు

రేవంత్‌ను కేసు నుంచి తప్పించడానికే ల్యాబ్ తగులబెట్టారని ఆరోపణ


2లో..

## మాకు బీఆర్ఎస్‌పైనే అనుమానం

కేటీఆర్ ప్రచారం వెనుక ఓటమి భయం

: ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

# అంతరిక్ష రంగంలో భారత్ కీలక పురోగతి



- శత్రు ఉపగ్రహాలపై నిఘా..!
- కీలక మైలురాయి సాధించిన 'ఏఎఫ్ఆర్' శాటిలైట్

న్యూఢిల్లీ : భారత అంతరిక్ష పరిశోధ నల్లో ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యం ఇటీవల పెరు గుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో అజిస్టా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కీలక మైలురాయి సాధించింది. తమ ఉపగ్రహం నుంచి కక్ష్యలోని మిగతా 2లో..



# మే 3న 'నీట్'

ఫిబ్రవరి 8 నుంచి మార్చి 9వరకు దరఖాస్తుల స్వీకరణ

న్యూఢిల్లీ :దేశవ్యాప్తంగా వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్) యూజీ పరీక్షకు నోటిఫికేషన్ వచ్చేసింది. ఈ పరీక్షను మే 3న నిర్వహించనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆదివారం ప్రకటించింది. ఫిబ్రవరి 8 నుంచి మార్చి 9వ తేదీ మిగతా 2లో..



# లోకోటికి కన్నీటి వీడ్కోలు



ఇస్రోజివాడిలో ముగిసిన చందర్ అంత్యక్రియలు

కన్నీటి పర్యంతమైన గ్రామం

కామారెడ్డి :మూడున్నర దశాబ్దాల పాటు మావోయిస్టు కార్యకలాపాల్లో పాల్గొని పలు హోదాల్లో పనిచేసి పీడిత ప్రజల పక్షాన నిలిచిన విప్లవ వీరుడు లోకోటి చందర్ అలియాస్ పడకల్ స్వామి, అలియాస్ రవి, అలియాస్ ప్రభాకర్ అంత్యక్రియలు ఆదివారం ముగిశాయి. రెండురోజుల క్రితం మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా భమ్రఘడ్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్లో మృతి చెందిన విషయం తెలిసిందే. చందర్ మృతదేహాన్ని స్వగ్రామం అయిన కామారెడ్డి మండలం ఇస్రోజివాడికి ఆయన కుమారుడు లోకోటి రమేష్ ఆదివారం స్వగ్రామానికి చేరుకోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. దశాబ్దాల కాలం పాటు బానిసత్వానికి గురై పీడించబడుతున్న ప్రజల పక్షాన నిలబడిన విప్లవ వీరుడు నేలకొరగడంతో ఇస్రోజివాడి గ్రామం కన్నీటి పర్యంతమైంది.వీరునికి చివరిసారిగా నివాళులర్పించేందుకు వివిధ జిల్లాల నుంచి మిగతా 2లో..

# ఉగ్రవాదంపై రాజీపడబోం





- ముగిసిన ప్రధాని మోదీ మలేసియా పర్యటన
- భారత్-మలేసియా బంధం మరింత బలోపేతం
- విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్

కౌలాలంపూర్ :ఉగ్రవాదంపై భారత్ రాజీపడదని ప్రధాని నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. మలేషియా పర్యటనలో భాగంగా ఆ దేశ ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రక్షణ, జాతీయ భద్రత, సెమీకండక్టర్లు, వాణిజ్యం సహా పలు అంశాలపై చర్చలు జరిపారు. సమావేశం అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ మలేషియాతో భారత్‌కు ప్రత్యేకమైన అనుబంధం ఉందన్నారు. ఇరు దేశాలు విభిన్న రంగాల్లో సంబంధాలను మరింత శక్తిమంతం చేసుకునేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. "ఉగ్రవాదంపై మా సందేశం స్పష్టంగా ఉంది. ఈ విషయంలో ద్వంద్వ వైఖరి, రాజీ వైఖరికి చోటు లేదు. భారత్-మలేషియా సముద్ర సరిహద్దులు పంచుకుంటున్నాయి. ఇరు దేశాల ప్రజల మధ్య లోతైన ఆత్మీయ బంధం ఉంది. ఇండో పసిఫిక్ ప్రాంతం ప్రపంచానికి వృద్ధి యంత్రంగా మారింది " అని పేర్కొన్నారు. భారత్-మలేషియా మధ్య ఆరు కీలక ఒప్పందాలు జరిగాయి. అంతకు ముందు కౌలాలంపుర్ విమానాశ్రయంలో ప్రధాని మోదీకి ఘన స్వాగతం లభించింది. మలేసియాలో రెండు రోజుల పర్యటనను ముగించుకొని ప్రధాని మోదీ భారత్‌కు బయలుదేరారు. ఈ విషయాన్ని విదేశాంగ శాఖ 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. "మలేసియాలో ప్రధాని మోదీ పర్యటన విజయవంతమైంది. ఆ దేశం మోదీకి ఘన స్వాగతం పలికి ప్రత్యేక ఆతిథ్యాన్ని అందించింది. ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతంగా మారాయి" అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. కాగా, ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో అద్భుతమైన సమావేశం జరిగిందని మోదీ 'ఎక్స్'వేదికగా కొనియాడారు. తమ స్నేహపూర్వక బంధాన్ని పొరుగుదేశాలు ఎప్పటికీ ఆస్వాదిస్తాయన్నారు. వాణిజ్యం, రక్షణ సహా పలు సెక్టార్‌లో సహకారం అందించుకోవాలని ఇరుదేశాలు బలంగా నిశ్చయించుకున్నాయని మిగతా 2లో..

# పదేళ్లపాటు కేసీఆర్ పేదలకు ఇళ్లు ఇవ్వలేదు

కాంగ్రెస్ ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు నిధులివ్వలేదు : డిప్యూటీ సీఎం భట్టి

రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం దోపిడీ పాలన కొనసాగించిందని వెల్లడి

వైరా : బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా వైరాలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల కాలనీలు నిర్మించిందని చెప్పారు. ఇప్పుడు కూడా అదే తరహాలో ఇస్తున్నామన్నారు. "మన నిధులు మనకే ఖర్చు చేయాలని పోరాడి తెలంగాణ సాధించుకున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం నిధులను పేదల కోసం ఖర్చు చేయలేదు. కాంగ్రెస్ ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు కేసీఆర్ నిధులు ఇవ్వలేదు. సాగుకు ఉచిత విద్యుత్‌ను మొదటి సారి అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే. ప్రస్తుతం ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ మిగతా 2లో..





# 'నక్సలిజం'పై అమిత్ షా కీలక భేటీ

డెడ్‌లైన్ సమీపిస్తున్న వేళ కీలక సమావేశం

న్యూఢిల్లీ :ఈ ఏడాది మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజాన్ని తుడిచిపెడతామని కేంద్రం ప్రకటిస్తూ వస్తోంది. ఈ డెడ్‌లైన్ సమీపిస్తున్న వేళ.. ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పుర్‌లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలను సమీక్షించారు. వామపక్ష తీవ్రవాదంపై పోరాటంలో భాగంగా చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయని 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. "భద్రతా వ్యూహాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, మావోయిస్టుల ఆర్థిక నెట్‌వర్క్‌లను మిగతా 2లో..

# రష్యా నుంచి చమురు కొనుగోళ్లు తగ్గుముఖం

- కానీ కొన్ని దిగుమతులు కొనసాగుతాయ్
- సంబంధిత వర్గాల వెల్లడి

న్యూఢిల్లీ :సుంకాలను తగ్గించేందుకు అమెరికా అంగీకరించినందుకు ప్రతిగా, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ క్రమంగా తగ్గించే అవకాశాలు ఉన్నాయని సంబంధిత వర్గాలు అంటున్నాయి. అయితే ప్రస్తుతానికి రష్యా నుంచి భారత్‌కు చమురు దిగుమతులు కొనసాగుతాయని తెలుస్తోంది. భారత్‌లోని నయారా ఎనర్జీ లాంటి చమురు రిఫైనరీలకు ఇతర ప్రత్యామ్నాయాలు లేనందున, రష్యా నుంచి అవి చమురు దిగుమతిని మిగతా 2లో..

యూఎస్ నుంచి 500 బి.డాలర్ల దిగుమతులు

# అది మాకు చిన్న సంఖ్య



- భారత్ సామర్థ్యం 2 ట్రిలియన్ డాలర్లు
- అమెరికా పెట్టిన ఐదేళ్ల ట్రేడ్ టార్గెట్ చిన్నదే
- వాణిజ్య ఒప్పందంపై కేంద్రమంత్రి పీయుష్ గోయల్

న్యూఢిల్లీ :రానున్న ఐదేళ్లలో అమెరికా నుంచి రూ.45.29 లక్షల కోట్లు (500 బిలియన్ డాలర్లు) విలువైన వస్తు, ఉత్పత్తులను కొనడం అనేది భారత్‌కు సమస్యే కాదని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయుష్ గోయల్ స్పష్టం చేశారు. వాస్తవానికి అది చాలా చిన్న సంఖ్య అని, అమెరికాకు రూ.1.81 కోట్ల కోట్ల (2 ట్రిలియన్ డాలర్లు) గిరాకీని అందించే సామర్థ్యం వికసిస్తున్న భారత ఆర్థిక వ్యవస్థకు ఉందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఏటా వివిధ ప్రపంచ దేశాల నుంచి రూ.27.17 లక్షల కోట్లు (300 బిలియన్ డాలర్లు) విలువైన వస్తు, ఉత్పత్తులను భారత్ దిగుమతి చేసుకుంటోందని పీయుష్ గోయల్ చెప్పారు. భారత్ నుంచి ఆయా దేశాలకు వెళ్తున్న ఈ ఆర్డర్ల విలువ రానున్న ఐదేళ్లలో రూ.1.81 కోట్ల కోట్ల (2 ట్రిలియన్ డాలర్లు)కు పెరుగుతుందని తాను అమెరికా వాణిజ్య శాఖ మంత్రి, అధికార వర్గాలకు వివరించానని ఆయన పేర్కొన్నారు. ఒకవేళ అమెరికా వస్తు, ఉత్పత్తులు సరైన ధరలకు లభిస్తే, ఈ ఆర్డర్లన్నీ దాని వైపుగా మళ్లుతాయని చెప్పానన్నారు. తాజాగా ఓ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో భారత్-అమెరికా ట్రేడ్ డీల్ చర్చలతో ముడిపడిన కీలక మిగతా 2లో..

# వైఫల్యాలు లేకుండా విజయాలు రావు

- పట్టుదలతో ముందుకు వెళ్లండి
- జీవితం సూటిగా సాగదు
- అందరికీ ఆలోచించే స్వేచ్ఛ ఉండాలి
- జెన్‌జీకి రాహుల్ గాంధీ సందేశం



న్యూఢిల్లీ :నేటి యువత జీవితంపై అతిగా ఒత్తిడి పడాల్సిన అవసరం లేదన్నారు కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ. జీవితం ఎప్పుడూ ఒకే దారిలో సూటిగా సాగదని అభిప్రాయపడ్డారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆలోచనలు మార్చుకుంటూ, పట్టుదలతో ముందుకు సాగితే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని జెన్‌జీకి సందేశం ఇచ్చారు. ఆదివారం దిల్లీలో యూఏఈకి చెందిన ఎన్‌ఆర్‌ఐ జెన్‌జీ విద్యార్థులతో రాహుల్ గాంధీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. యువత అడిగిన ప్రశ్నలకు ఆయన నేరుగా, ఎలాంటి ఫిల్టర్లూ లేకుండా సమాధానాలు ఇచ్చారు.ఆ సంభాషణకు సంబంధించిన వీడియోను తన యూట్యూబ్ ఛానల్‌లో పంచుకున్నారు. విద్యార్థులతో చర్చలో నేటి యువత ఎదుర్కొంటున్న ఒత్తిడులు, భవిష్యత్‌పై అనిశ్చితి, కెరీర్ ఎంపికలపై సందేహాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. కెరీర్‌తో పాటు ప్యాషన్‌ను ఎలా కొనసాగించాలి? స్వేచ్ఛగా ఆలోచించడానికి, మాట్లాడడానికి ధైర్యం ఎలా పెంపొందించుకోవాలి? ఇతరుల విమర్శలు, జడ్జ్‌మెంట్‌ను ఎలా ఎదుర్కోవాలి? వంటి ప్రశ్నలను విద్యార్థులు మిగతా 2లో..

# బంగ్లాదేశ్ ఎన్నికలు ఓ నాటకం

కొత్త ప్రభుత్వానికి సంక్షోభం తప్పదు: షేక్ హసీనా

న్యూఢిల్లీ :ఈ నెల 12వ తేదీన బంగ్లాదేశ్‌లో సాధారణ ఎన్నికలు జరగబోతున్నాయి. 2024లో మాజీ ప్రధాని షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ ప్రభుత్వం కూలిపోయిన తర్వాత జరుగుతున్న ఈ ఎన్నికలకు అంతర్జాతీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. యూనస్ ప్రభుత్వం అవామీ లీగ్ పార్టీపై ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించిన నేపథ్యంలో బంగ్లాదేశ్‌లో బీఎన్‌పీ, జమాతే ఇస్లామీ పార్టీల మధ్య పోటీ నెలకొంది. ఈ క్రమంలో మిగతా 2లో..

# స్థిరత్వమే లక్ష్యం

- బడ్జెట్‌కు ప్రధాన బలంగా 'పాలసీ పింగ్‌పాంగ్'
- వికసిత్ భారత్ కోసం బ్యాంకింగ్ రంగంపై హై లెవల్ కమిటీ త్వరలో ఏర్పాటు: నిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ :ప్రధాని నరేంద్ర మోదీ పదేపదే చెప్పే 'విధానాల్లో అస్థిరతను నివారించడం' (అవాయిడ్ పాలసీ పింగ్‌పాంగ్) అనే సూత్రం ఈసారి కేంద్ర బడ్జెట్‌కు ప్రధాన బలంగా మారిందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌ను పూర్తిగా పాలసీ స్థిరత్వం, దీర్ఘకాల ప్రణాళికల దిశగా రూపొందించామని ఆమె స్పష్టం చేశారు. తక్షణ ప్రయోజనాల కోసం ప్రజాకర్షక నిర్ణయాల కంటే, దేశాన్ని వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దే బలమైన ఆర్థిక పునాదులకే ప్రాధాన్యం ఇచ్చామని చెప్పారు.మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సీతారామన్ మాట్లాడుతూ, ప్రజలు మూడోసారి మోదీని ఎన్నుకోవడం వెనుక ప్రధాన కారణం స్థిరత్వమని పేర్కొన్నారు. అదే స్థిరత్వం ప్రభుత్వ విధానాల్లో, బడ్జెట్ అమల్లో కూడా ప్రతిబింబిస్తోందని వివరించారు. ఒకసారి పాలసీ దిశ నిర్ణయిస్తే, దానిని మధ్యలో మిగతా 9లో..

# లోకోటికి కన్నీటి వీడ్కోలు

పౌరహక్కుల సంఘం నేతలు పెద్దఎత్తున ఇస్రోజీవాడి గ్రామానికి చేరుకుని లోకోటి చందర్ మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రజలకు మేలు చేస్తారని ఓటేసి గద్దెమీద కూర్చోబెడితే ఎన్ కౌంటర్ల పేరిట హత్యలు చేస్తున్నారని ఆరోపించారు. మావోయిస్టులను మొత్తంగా ఏరివేయడానికి మార్చి 31 డెడ్ లైన్ పేరుతో బూటకపు ఎన్ కౌంటర్లు చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గడ్చిరోలిలో జరిగింది బూటకపు ఎన్ కౌంటర్ అని పేర్కొన్నారు. ఎన్ కౌంటర్లలో చనిపోయేది ఆదివాసీలు, గిరిజన బిడ్డలేనన్నారు. ఇవి ఎన్ కౌంటర్లు కావని, ప్రభుత్వ హత్యలని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఈ బూటకపు ఎన్ కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## అంతరిక్ష రంగంలో భారత్ కీలక పురోగతి

వస్తువులను చిత్రీకరించే స్వదేశీ సాంకేతికతను విజయవంతంగా పరీక్షించింది. దీంతో ఉపగ్రహాలపై నిఘా ఉంచే సామర్థ్యాన్ని భారత్ ప్రైవేటు రంగం సొంతం చేసుకున్నట్లయ్యింది. 80 కిలోల భూ పరిశీలన ఉపగ్రహం ఏఎఫ్ఆర్‌ను ఫాల్కన్ 9 ద్వారా అజిస్టా రెండున్నరేళ్ల క్రితం కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ప్రస్తుతం విజయవంతంగా పనిచేస్తోన్న ఈ శాటిలైట్ మరో రెండున్నరేళ్లు సేవలు అందించగలదు. ఈ క్రమంలో పరిశోధనల్లో భాగంగా ఏఎఫ్ఆర్ సాయంతో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని అజిస్టా విజయవంతంగా చిత్రీకరించింది. వీటికి సంబంధించి ఫిబ్రవరి 3న రెండు ప్రయోగాలను వేర్వేరు వాతావరణ సందర్భాల్లో చేసింది. తొలి ప్రయోగాన్ని 300 కి.మీ దూరం నుంచి, రెండో ప్రయోగాన్ని 245 కి.మీ దూరం నుంచి చేసినట్లు వెల్లడించింది. ఈ రెండు సందర్భాల్లోనూ వేగంగా తిరుగుతున్న ఐఎస్ఎస్‌ను ఏఎఫ్ఆర్ సెన్సర్లు స్పష్టంగా చిత్రీకరించాయని.. ట్రాకింగ్ అల్గరిథమ్‌లు, ఎలక్ట్రో–ఆప్టికల్ ఇమేజింగ్ వందశాతం కచ్చితత్వాన్ని ప్రదర్శించాయని తెలిపింది. ఈ రెండు సాంకేతికతలను దేశీయంగానే అభివృద్ధి చేశామని, కక్ష్యలోని వస్తువులను ట్రాక్ చేసేందుకు ఇవి ఉపయోగించవచ్చని అజిస్టా వెల్లడించింది.కమ్యూనికేషన్, నావిగేషన్, భూమి పరిశీలన, వ్యూహాత్మక అవసరాల కోసం ప్రస్తుతం భారత్ దాదాపు 50 శాటిలైట్లను ఆపరేట్ చేస్తోంది. వీటికి రక్షణ కల్పించేందుకు కక్ష్యలో ఇతర ఉపగ్రహాలు ఏం చేస్తున్నాయనే విషయం తెలుసుకోవడం ఎంతో అవసరమని నిపుణులు చెబుతున్నారు. ఈ నిఘా సామర్థ్యాలపై ఇస్రో ఇప్పటికే దృష్టి పెట్టగా.. వీటికి అజిస్టా వంటి ప్రైవేటు రంగ సంస్థల పరిశోధనలు మరింత దోహదం చేస్తాయని అంటున్నారు.

## మే 3న నీట్

రాత్రి 9 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. తెలుగు, ఇంగ్లిష్, హిందీతో పాటు మొత్తం 13 భాషల్లో ఈ పరీక్ష నిర్వహించనున్నారు. అభ్యర్థి గుర్తింపు వెరిఫికేషన్ కోసం ఆధార్ ఆధారిత ఈకేవైసీని ప్రవేశపెట్టారు. లైవ్‌ఫొటో: ఆన్‌లైన్ దరఖాస్తు సమర్పించే సమయంలో లైవ్ ఫొటో క్యాప్చర్ చేయడం తప్పనిసరి. తద్వారా సిస్టమ్ మీ లైవ్ ఫొటోని ఆటోమేటిక్‌గా ఆధార్‌తో సరిపోల్చుతుంది. ఒకవేళ మీ లైవ్ ఫొటో ఆధార్‌తో సరిపోలకపోతే.. అందుకు వీలుగా మీ గుర్తింపును నిర్ధారించేలా తగిన ధ్రువీకరణపత్రాలను అదనంగా అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. సిటీ సెలక్షన్: అభ్యర్థులు తమ దరఖాస్తు ఫారంలో అందించిన ప్రస్తుత/శాశ్వత అడ్రస్ ఆధారంగానే పరీక్ష కేంద్రాలను కేటాయిస్తారు. జనరల్ కేటగిరీ అభ్యర్థులకు దరఖాస్తు రుసుం రూ.1700 కాగా, జనరల్ ఈడబ్ల్యూఎస్/ఓబీసీ–ఎన్‌సీఎల్ అభ్యర్థులకు రూ.1600, ఎస్సీ, ఎస్టీ/దివ్యాంగులు/థర్డ్ జెండర్ అభ్యర్థులు రూ.1000 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. అడ్మిట్ కార్డుల డౌన్‌లోడ్, పరీక్ష కేంద్రాలకు సంబంధించిన సమాచారాన్ని తర్వాత వెల్లడించనున్నారు. నీట్ పరీక్ష మే 3న (ఆదివారం) మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనుంది. ఎంబీబీఎస్, బీడీఎస్, బీఎస్ఎంఎస్, బీయూఎంఎస్, బీహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఏటా ఈ పరీక్ష నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఏవైనా సందేహాలు ఉంటే 011-40759000, 011-69227700 ఫోన్ నంబర్లు లేదా నివవబిబీణ2026ఏనిబిజీ.జీఇ.తిని ఈ–మెయిల్ ద్వారా సంప్రదించవచ్చని ఎన్‌టీఏ అధికారులు సూచించారు. పరీక్ష సరళి, సిలబస్, ఇతర పూర్తి వివరాలతో కూడిన బుక్‌లెట్ కోసం క్లిక్ చేయండి.

## పాకిస్థానీ ఏజెంట్‌తో సంబంధాలు..

**గౌరవ్ గొగొయ్‌పై అస్సాం సీఎం తీవ్ర ఆరోపణలు**

న్యూఢిల్లీ :లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష ఉపనేత గౌరవ్ గొగొయ్‌పై అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ తీవ్ర విమర్శలు చేశారు. ఆయనకు పాకిస్థానీ ఏజెంట్ అలీ తౌఖీర్ షేక్‌తో సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు. ఆ ఏజెంట్ 2010-13 మధ్యకాలంలో 13 సార్లు భారత్‌కు వచ్చాడని, ప్రపంచవ్యాప్తంగా అతడు భారత వ్యతిరేక ప్రచారం చేశాడని పేర్కొన్నారు. ఈమేరకు గువాహటిలో నిర్వహించిన మీడియా సమావేశంలో హిమంత మాట్లాడారు."పాకిస్థానీ ఏజెంట్ అలీతో గౌరవ్ గొగొయ్, ఆయన సతీమణి, బ్రిటన్ పౌరురాలైన ఎలిజబెత్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఓ పాక్ సంస్థ ఆమెకు ఉద్యోగం ఇచ్చి, ఆ తర్వాత భారత్‌కు బదిలీ చేసింది. ఆమె జీతాన్ని అలీ చెల్లించాడు. అనంతరం ఆమె ఓ భారత సంస్థలో పనిచేస్తున్నప్పుడు.. ఆరు సార్లు ఇస్లామాబాద్‌కు వెళ్లారు. మరో స్వచ్ఛంద సంస్థలో చేరిన తర్వాత మూడుసార్లు పాక్‌ను సందర్శించారు. ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు అటారీ సరిహద్దు మీదుగా మాత్రమే వెళ్లేవారు. ఎప్పుడూ విమానం ఎక్కలేదు.ఎలిజబెత్‌కు చెల్లింపుల విషయంలో ఎఫ్‌సీఆర్ఏ నిబంధనల ఉల్లంఘన జరిగింది. భారత్‌కు సంబంధించిన సమాచారాన్ని ఆమె సేకరించి.. అలీకి నివేదికలు ఇచ్చేవారు. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాతావరణ చర్యలకు సంబంధించి ఇంటెలిజెన్స్ వర్గాల నుంచి సమాచారాన్ని సేకరించారు.

**రష్యాలో కత్తిపోట్ల ఘటన..**

## కోలుకుంటున్న భారతీయ విద్యార్థులు

**దాడిచేసిన దుండగుడు 'నియోనాజీ'**

**మాస్కో :**రష్యా బాష్కోర్తోస్థాన్ రిపబ్లిక్‌లోని యూనివర్సిటీలో గాయపడిన నలుగురు భారతీయ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని, ప్రస్తుతం వారు కోలుకుంటున్నారని భారత దౌత్య కార్యాలయం వెల్లడించింది. కజాన్‌లోని రాయబార కార్యాలయ అధికారులు విద్యార్థులు చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వెళ్లి పరామర్శించినట్లు పేర్కొంది. వారితోపాటు వారి కుటుంబీకులతో అధికారులు టచ్‌లో ఉన్నట్లు తెలిపింది. అయితే, ఈ ఘాతుకానికి పాల్పడిన వ్యక్తి తొమ్మిదో తరగతి విద్యార్థిగా గుర్తించిన విషయం తెలిసిందే.రాజధాని మాస్కోకు దాదాపు 1200 కి.మీ దూరంలో ఉన్న యూఫా స్టేట్ మెడికల్ యూనివర్సిటీలోకి పదిహేనేళ్ల విద్యార్థి కత్తితో ప్రవేశించాడు. అనంతరం అక్కడున్న విద్యార్థులపై దాడికి పాల్పడ్డాడు. అతడిని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించిన ఇద్దరు పోలీసులపైనా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఈ క్రమంలో నినాదాలు చేస్తూ తాను ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించాడు. తీవ్ర గాయాలైన అతడిని ఆసుపత్రిలో చేర్పించగా.. పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. అయితే, ఇతడు నియో–నాజీ సంస్థ భావజాలానికి ప్రభావితమైనట్లు కనిపిస్తోందని స్థానిక మీడియా పేర్కొంది. నిందితుడు నిషేధిత వైట్ పవర్ లేదా నేషనల్ సోషలిజం సంస్థకు చెంది ఉండవచ్చని నిఘావర్గాలు తెలిపాయి.

రష్యాలో భారతీయులపై దాడిచేసిన దుండగుడు 'నియోనాజీ'

రష్యా బాష్కోర్తోస్థాన్ రిపబ్లిక్‌లోని ఓ యూనివర్సిటీ విద్యార్థుల హాస్టల్‌లో భారతీయులపై కత్తితో దాడి చేసిన వ్యక్తి నియో–నాజీ సంస్థ భావజాలానికి ప్రభావితమైనట్లు తేలింది. అతడు వయసు కేవలం 15 ఏళ్లు మాత్రమే కావడం గమనార్హం. ఈ దాడిలో నలుగురు భారతీయులు సహా మొత్తం ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. నిందితుడు నిషేధిత వైట్ పవర్ లేదా నేషనల్ సోషలిజం సంస్థకు చెందినవాడిగా ఓ టెలిగ్రామ్ ఛానల్ పేర్కొంది. దీనిని రష్యా సుప్రీంకోర్టు 2012లోనే ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది.

# కొత్త జిల్లాలు రావు..ఉన్న జిల్లాలు పోవు



జిల్లాలను తొలగించేది లేదని, కొత్త జిల్లాలను ఏర్పాటు చేసేది లేదని వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. దీనిలో భాగంగా జిల్లాలోని గుణపురం మండలం చెల్పూర్ పరిధిలో బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. జిల్లాలను రద్దు చేసే ఆలోచన తనకు లేదని స్పష్టం చేశారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేయాలంతే ప్రజలతో చర్చించే చేస్తామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో భూపాలపల్లి జిల్లా ఎక్కడికీ పోదు, ఎప్పటికీ కొనసాగుతుందని తెలిపారు. ఈ విషయంపై కొందరికి విషం చిమ్మడమే పని అని విపక్షాలను విమర్శించారు. మెడికల్ బోర్డు విషయంలో విషం చిమ్మితే ఊరుకునేది లేదని ఉద్ఘాటించారు. సింగరేణి కార్మికుల వల్లే ప్రజాప్రభుత్వం అధికారంలో ఉందని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేయదని వెల్లడించారు. సింగరేణి కార్మికుల వల్లే ప్రజాప్రభుత్వం అధికారంలో ఉందని సీఎం రేవంత్?రెడ్డి స్పష్టం చేశారు. కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేయదని వెల్లడించారు.ఉమ్మడి వరంగల్ జిల్లాకు గొప్ప చరిత్ర ఉందిని సీఎం పేర్కొన్నారు. దేశానికే నాయకత్వం వహించిన మాజీ ప్రధాని పీవీ ఈ ప్రాంతం నుంచే ప్రాతినిథ్యం వహించారని ఆయన తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కీలక పాత్రపోషించిందని కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ గొప్ప ఉద్యమ నేత అని పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల ప్రత్యేకతను ఉద్యమంలో చూశామని వెల్లడించారు.2004-14 మధ్య 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇచ్చామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఎవరికైనా డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు వచ్చిందా అని ప్రశ్నించారు. అయితే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవితకు మాత్రం ఫామ్‌హౌస్‌లు ఇచ్చాయని విమర్శించారు. కేసీఆర్‌కు పేదల పట్ల ఎలాంటి పట్టింపు లేదు అని పునరుద్ఘాటించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఉన్న ఊరిలో ఓట్లన్నీ బీఆర్ఎస్‌కు అని వారు అంటే ఇందిరమ్మ ఇళ్లు ఉన్న ఊరిలో ఓట్లన్నీ కాంగ్రెస్‌కు అని ఆనాడు చెప్పానని సీఎం పేర్కొన్నారు. అందుకే ప్రజలు కాంగ్రెస్‌కు గంపగుత్తగా ఓట్లు వేశారని వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన ఇళ్లన్నీ నిర్మించుకొమ్మని అన్నారు. ఏప్రిల్ తర్వాత ఇందిరమ్మ ఇల్లు రెండోవిడత ఇస్తామని వెల్లడించారు.దక్షిణ కుంభమేళాగా సమ్మక్క-సారలమ్మ జాతరను జరుపుకున్నామని సీఎం పేర్కొన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న దేవాలయాలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని హామీఇచ్చారు. అటవీ ప్రాంతంలో రిసార్ట్‌లను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.కిషన్‌రెడ్డి కల్వకుంట్ల కిషన్‌రావుగా మారి కేసీఆర్, కేటీఆర్ అరెస్టును ఆపుతున్నారని సీఎం పేర్కొన్నారు. కేసీఆర్‌ను అరెస్టు చేయడానికి నేను ముఖ్యమంత్రినా అని కిషన్‌రెడ్డి చెప్తున్నారని తెలిపారు. సర్వం త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని సీబీఐ, ఈడీ కేసులతో అవమానిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈడీ, సీబీఐ కేసులతో రాహుల్‌గాంధీని వేధిస్తున్నారని తెలిపారు. కాళేశ్వరంలో అవినీతి చేసిన కేసీఆర్‌ను ఎందుకు అరెస్టు చేయడంలేదని కేంద్రాన్ని నిలదీశారు. ఫార్ములా–ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్‌ను కాపాడుతున్నది మీరు కాదా? అని ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును అరెస్టు చేసే వరకు కిషన్‌రెడ్డి పేరు కిషన్‌రావే అని అన్నారు. కేసీఆర్‌కు దొంగ పుత్రుడు కేటీఆర్ దత్త పుత్రుడు కిషన్‌రెడ్డి అని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్‌తో బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు దండుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ అంటే బ్లాక్‌మెయిల్ రాజకీయ సమితిఅని విమర్శల వర్షం కురిపించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు. బీజేపీ సాయానికి 8 ఎంపీ సీట్లను బీఆర్ఎస్ ఇచ్చిందిని చెప్పారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపునకు బీఆర్ఎస్ సహాయపడుతోందన్నారు .కేసీఆర్, మోదీని చూసి ఓటు వేయాలని బీఆర్ఎస్, బీజేపీ చెప్తున్నాయని సీఎం అన్నారు. మోదీ ఫొటో చూసి ఓటు వేయాలంటున్నారు గల్లీలో సమస్యలను మోదీ వచ్చి తీరుస్తారా అని ప్రశ్నించారు. పిల్లగాడిని చూసి పిల్లనిస్తారా, పెళ్లి పెద్దను చూసి పిల్లనిస్తారా? అంటూ విమర్శించారు. మనవారిని గెలిపిస్తే ఇక్కడే ఉంటూ మన పనులు చేస్తారని హామీ ఇచ్చారు. తన దగ్గరకు వచ్చి సంతకాలు పెట్టించుకునే చనువు మీ నాయకుడికి ఉంది అని పేర్కొన్నారు. ఏనాడైనా మోదీ భూపాలపల్లి వచ్చారా? అని అడిగారు. కేసీఆర్, మోదీని చూసి ఓటు వేస్తే మోసపోతారని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.రెండేళ్లలో మున్సిపాల్టీలకు రూ.17,442 కోట్లు ఇచ్చామని పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ మున్సిపాల్టీలకే రూ. 6,016 కోట్లు కేటాయించామని వెల్లడించారు. కౌన్సిలర్ ఎవరో ఉంటే ఎమ్మెల్యేను అడగలేదన్నారు. ఎమ్మెల్యే సహకారం లేకపోతే తాను కూడా నిధులు ఇచ్చే పరిస్థితి ఉండదని తెలిపారు. ఇంటిల్లిపాదికి కేసీఆర్ పదవులు ఇచ్చారని విమర్శించారు. మున్సిపల్ మంత్రిగా కేటీఆర్ భూపాలపల్లికి ఏమైనా చేశారా అని ప్రశ్నించారు.సింగరేణి కార్మికులకు నష్టం కలిగించే ఏ నిర్ణయమూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకోదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొందరు ప్రభుత్వంపై విషం చిమ్మడమే పనిగా పెట్టుకున్నారని, మెడికల్ బోర్డు విషయంలో విషం చిమ్మితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సింగరేణి కార్మికుల వల్లే ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉందన్నారు.పుర ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. రేగొండ మండలం కొడవటంచ చేరుకున్న సీఎం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని సందర్శించి, పక్కనే ఉన్న బాలాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రూ.12.15 కోట్లతో చేపడుతున్న ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ పనుల్లో భాగంగా నిర్మించిన వసతి గృహ భవనాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం గణపురం మండలం చెల్పూర్ పరిధిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు.' 'ఉమ్మడి వరంగల్ జిల్లాకు గొప్ప చరిత్ర ఉంది. దేశానికే నాయకత్వం వహించిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఈ ప్రాంతం నుంచే ప్రాతినిథ్యం వహించారు. తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాది కీలకపాత్ర. సింగరేణి కార్మికుల ప్రత్యేకతను ఉద్యమంలో చూశాం. భూపాలపల్లి జిల్లాను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. జిల్లాలను రద్దు చేసే ఆలోచన మాకు లేదు. జిల్లాల పునర్ వ్యవస్థీకరణ చేయాలంటే ప్రజలతో చర్చించే చేస్తాం.

## పదేళ్లపాటు కేసీఆర్ పేదలకు ఇళ్లు ఇవ్వలేదు

ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నాం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి" అని భట్టి విక్రమార్క కోరారు.

## వైఫల్యాలు లేకుండా విజయాలు రావు

ముందుంచారు.వారిలో చాలామంది తమకు ఆత్మవిశ్వాసం తక్కువగా ఉందని, ఇతరులు ఎలా చూస్తారోనన్న భయం వెంటాడుతోందని తెలిపారు. దీనిపై స్పందించిన రాహుల్ గాంధీ, సమాజం మనపై లేబుల్స్ వేయడానికి ప్రయత్నిస్తుందని, కానీ మన అసలైన వ్యక్తిత్వాన్ని మనమే నిర్ణయించుకోవాలని సూచించారు. "ప్రపంచం మీకు మీరు ఎవరో చెబుతుంటుంది. కానీ మీకు మీరు నిజాయితీగా ఉండటం ముఖ్యమైంది" అన్నారు.కెరీర్ ఎంపికలపై మాట్లాడుతూ, "మీకు నచ్చిన పని చేయండి. మీ ఉద్దేశం మంచిదైతే భయపడాల్సిన అవసరం లేదు. ఇతరులు ఏమనుకుంటారన్నది పక్కన పెట్టండి" అని యువతకు ధైర్యం చెప్పారు. తన భారత్ జోడో యాత్ర అనుభవాలను గుర్తు చేసుకుంటూ, "మన పరిమితి మనం అనుకున్నదానికంటే ఎక్కువ. దేశవ్యాప్తంగా ఎన్నో వర్గాల ప్రజలను కలిసిన తర్వాత ప్రతి ఒక్కరికీ తమ సొంత ప్రయాణం ఉందని తెలుసుకున్నాను. ఆ ప్రయాణాన్ని వారు స్వేచ్ఛగా అనుభవించాలి" అన్నారు. మతం, కులం పేరుతో విభజించకుండా అందరికీ ఆలోచించే స్వేచ్ఛ ఉండాలని చెప్పారు.

ప్లాన్ వేసుకున్నట్టు అన్నీ జరగవు

జీవిత దృక్పథంపై మాట్లాడుతూ, "ఒక ప్లాన్ వేసుకున్నట్టు అన్నీ జరగవు. పరిస్థితులు మారుతుంటాయి. వాటిని అంగీకరించే మనస్తత్వం ఉండాలి. ఫ్లెక్సిబిలిటీ, పట్టుదల ఉంటే విజయం మీవైపు వస్తుంది" అని సూచించారు. విజయాన్ని ఎలా నిర్వచించాలన్న ప్రశ్నకు, "పదవి, డబ్బు మాత్రమే విజయం కాదు. ఏ పరిస్థితుల్లోనైనా మనసుకు ప్రశాంతంగా ఉండటం, ఇతరుల పట్ల ప్రేమ, గౌరవం కలిగి ఉండటమే అసలైన విజయం" అన్నారు. "విఫలాలు లేకుండా విజయాలు రావు" అని యువతకు గుర్తుచేశారు.ప్యాషన్ విషయంలో ఉదాహరణ ఇస్తూ, "మీకు డ్యాన్స్ అంటే ఇష్టం అయితే, ఎవరో మీరు చేయలేరని చెప్పినా వదిలేయకండి. మళ్లీ మళ్లీ ప్రయత్నించండి. ఒక రోజు మీరు విజయం సాధిస్తారు" అని ప్రోత్సహించారు. మొత్తంగా జెన్‌జీ యువత ఆత్మవిశ్వాసంతో, నిజాయితీతో, స్వతంత్ర ఆలోచనతో ముందుకు సాగాలని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. మార్పులకు అనుగుణంగా మారుతూ, పట్టుదలతో కృషి చేస్తే జీవితంలో ఎలాంటి సవాళ్లనైనా అధిగమించవచ్చని స్పష్టం చేశారు.

## ఉగ్రవాదంపై రాజీపడబోం

తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ సీఈఓ ఫోరమ్‌తో భేటీ అయ్యారు. ఈ భేటీ ఇరు దేశాల మధ్య వాణిజ్య పెట్టుబడులకు కొత్త పుంతలు తొక్కనుందని మోదీ తెలిపారు. రక్షణ, జాతీయ భద్రత, సెమీకండక్టర్లు, వాణిజ్యం, ఏఐ, వృత్తి విద్య, ఐటీ, డిజిటల్ టెక్నాలజీ సహా మరిన్ని అంశాలపై ఇరు దేశ నాయకులు పలు చర్చలు జరిపారు.

## ల్యాబ్ అగ్నిప్రమాదంపై కేటీఆర్ అనుమానాలు

హనుమకొండ :

హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ ల్యాబ్ (ఎఫ్ఎస్ఎల్)లో అగ్ని ప్రమాదం కావాలనే చేశారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం హనుమకొండలో పర్యటించిన ఆయన మీడియాతో మాటాడారు. ఎఫ్ఎస్ఎల్ అగ్ని ప్రమాద ఘటనపై



రాష్ట్రప్రజలకు ఎన్నో అనుమానాలు ఉన్నాయని, అసలు నేరస్థులు ఎవరో తేలాలంటే రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు."ఓటుకు నోటు కేసు నుంచి రేవంత్‌ను తప్పించడానికే ల్యాబ్ తగులబెట్టారు. అందరూ మున్సిపల్ ఎన్నికల్లో బిజీగా ఉంటే రేవంత్‌రెడ్డి మాత్రం మురికి పనుల మీద ఉన్నారు. కేసు చివరి దశలో ఉన్నప్పుడు అగ్ని ప్రమాదం జరగడంపై అనేక ఆరోపణలు వస్తున్నాయి. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇంట్లో ఈడీ సోదాలు జరిగి ఏడాదిన్నర అయినా.. కనీసం కేసు కూడా నమోదు కాలేదు. సింగరేణి కుంభకోణం బయటపెట్టినా.. కేంద్రం స్పందించటంలేదు" అని కేటీఆర్ ఆరోపించారు.

## మాకు బీఆర్ఎస్‌పైనే అనుమానం

హైదరాబాద్ :

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ముడిపెట్టడం పూర్తిగా తప్పుడు ప్రచారమని అన్నారు. ఇలాంటి ఆరోపణలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా మాట్లాడటం బాధ్యతలేని రాజకీయానికి నిదర్శనమన్నారు. ఆధారాలు లేకుండా విమర్శలు చేయడం కేటీఆర్ స్థాయికి తగదని వ్యాఖ్యానించారు. ఈ ఘటన వెనుక అసలు ఎవరి పాత్ర ఉందో దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందని ఎంపీ చామల సూచించారు. గతంలో ఎస్ఐబీ కార్యాలయంలో కీలక ఫైల్స్ ధ్వంసం జరిగిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అప్పట్లోనూ ఇలాంటి అనుమానాలే వ్యక్తమయ్యాయని తెలిపారు. ఇప్పుడు ఫోరెన్సిక్ ల్యాబ్ ఘటనను కూడా రాజకీయంగా వాడుకోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. నిజాలు బయటకు రావాలంటే స్వతంత్ర దర్యాప్తు తప్పనిసరిగా జరగాలని డిమాండ్ చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి తప్పదనే భయంతోనే కేటీఆర్ ఈ విధమైన చిల్లర ప్రచారానికి పాల్పడుతున్నారని ఎంపీ చామల విమర్శించారు. ప్రజలు ఇప్పుడు నిజాన్నే నమ్ముతున్నారని, తప్పుడు ఆరోపణలను తిరస్కరిస్తున్నారని అన్నారు. అభివృద్ధి, పాలన గురించి మాట్లాడే ధైర్యం లేకనే ఇలాంటి ఆరోపణలకు దిగుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. ప్రజలే తగిన సమాధానం ఇస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## యూఎస్ నుంచి 500 బి.డాలర్ల దిగుమతులు..

# అది మాకు చిన్న సంఖ్య

వివరాలను పీయుష్ గోయల్ వెల్లడించారు."ఇప్పటికే ఏటా అమెరికా నుంచి 45 నుంచి 50 బిలియన్ డాలర్లు విలువైన వస్తు, ఉత్పత్తులను భారత్ కొంటోంది. అవన్నీ మన దేశంలో తయారు కాని సరుకులే. రానున్న ఐదేళ్లలో తమ నుంచి 500 బిలియన్ డాలర్లు విలువైన వస్తు, ఉత్పత్తులను కొనాలని భారత్‌ను అమెరికా కోరింది. వాస్తవానికి భారత్‌కు అది చాలా చిన్న సంఖ్య. త్వరలోనే భారత్‌లో 10 గిగావాట్ల డేటా సెంటర్లు ఏర్పాటు కానున్నాయి. వాటికి అవసరమైన పరికరాలను మనకు అమెరికా సప్లై చేయొచ్చు. భారత్‌కు విమానాలు, విమాన ఇంజిన్లు, విమాన విడిభాగాలు కావాలి. అవన్నీ మనకు అమెరికా అమ్మొచ్చు. ఇప్పటికే చాలా విమానాలు, విమాన ఇంజిన్ల కోసం అమెరికాకు భారత్ ఆర్డర్లు ఇచ్చింది. పెండింగ్‌లో ఉన్న ఈ ఆర్డర్ల విలువే 90 బిలియన్ డాలర్ల దాకా ఉంటుంది. విమానాల కోసం అమెరికాకు మరిన్ని ఆర్డర్లు ఇవ్వాలని టాటా గ్రూప్ అనుకుంటోందని నేను విన్నాను. ఈ లెక్కన రానున్న ఐదేళ్లలో భారత విమానయాన రంగం నుంచే అమెరికాకు 100 బిలియన్ డాలర్లకుపైగా ఆర్డర్లు లభిస్తాయి. ముడి చమురు, సహజ వాయువు, ఎల్‌పీజీ విభాగాల్లోనూ అమెరికాకు భారత్ ఆర్డర్లను ఇవ్వగలదు. భారత్‌లోని స్టీల్ పరిశ్రమల కోసం అమెరికా నుంచి బొగ్గును తెప్పించుకోవచ్చు. ప్రస్తుతం ఏటా 18 బిలియన్ టన్నుల బొగ్గును అమెరికా నుంచి భారత్ దిగుమతి చేసుకుంటోంది. ఏటా అమెరికా నుంచి 30 బిలియన్ డాలర్లు విలువైన బొగ్గును కొనే కెపాసిటీ భారతదేశ స్టీల్ పరిశ్రమకు ఉంది" అని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయుష్ గోయల్ వివరించారు.

**కాంగ్రెస్ కాలం నుంచే!**

"విమానాలు, బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, ఎల్‌పీజీ వంటి వాటిని కాంగ్రెస్ కాలం నుంచే మనకు అమెరికా సప్లై చేస్తోంది. యూపీఏ సర్కారు హయాంలోనూ ఈ వస్తు, ఉత్పత్తులను మనం అమెరికా నుంచి కొన్నాం. ఇందులో కొత్త విషయమేం లేదు. నాటికి, నేటికి వస్తు, ఉత్పత్తుల డిమాండ్ పెరిగింది అంతే. ప్రస్తుతం అన్ని రంగాల్లో వీటన్నింటి వినియోగం పెరిగింది. ఇప్పుడు భారత ప్రభుత్వం ఏఐ మిషన్‌తో ముందుకు సాగుతోంది. ఇందుకోసం అరుదైన ఖనిజ నిక్షేపాల తయారీ, ప్రాసెసింగ్‌పై ఫోకస్ పెట్టాల్సి ఉంటుంది. ఇవన్నీ చేయాలంటే అత్యుత్తమ ప్రమాణాలు కలిగిన ప్రత్యేక యంత్రాలు, ఐసీటీ ఉత్పత్తులు, ఎన్?వీడియా చిప్‌లు, క్వాంటమ్ కంప్యూటింగ్ మెషీన్స్ కావాలి. ఇవన్నీ మనకు ఎక్కడి నుంచి వస్తాయి? టెక్ ఉత్పత్తుల సప్లైలో అమెరికాయే అత్యంత శక్తివంతంగా ఉంది. అందుకే ఏటా 100 బిలియన్ డాలర్ల వ్యాపార ఆర్డర్లు ఇవ్వాలని అమెరికా పెట్టిన నిబంధన, భారత్‌కు చాలా ఈజీ. 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగే లక్ష్యంతో ఉన్న భారత్ ఎదుట అమెరికా పెట్టిన టార్గెట్ చాలా చిన్నది" అని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయుష్ గోయల్ తెలిపారు.

**వారు నాకు క్లోజ్!**

"ట్రేడ్ డీల్‌పై భారత్ తరఫున చర్చలు జరిపే క్రమంలో అమెరికా వాణిజ్య శాఖ వర్గాలకు నేను చాలా చేరువయ్యాను. వాళ్లంతా నాకు కుటుంబ సభ్యులలా క్లోజ్ అయ్యారు. అమెరికా ప్రభుత్వ ప్రతినిధి వర్గంలోని ప్రతి ఒక్కరిని నేను వ్యక్తిగతంగా కలిశాను. మా మధ్య బలమైన బంధం, భాగస్వామ్యం ఏర్పడ్డాయి. మేమంతా ఫ్రెండ్లీగా ఫోన్ కాల్స్‌లో మాట్లాడుకున్నాం. ట్రేడ్ డీల్‌కు సంబంధించి ఏయే రంగాల విషయంలో భారత్ రాజీపడదు అనే విషయాన్ని అమెరికా ప్రతినిధుల టీమ్‌కు నేను సూటిగా చెప్పాను. కచ్చితంగా దీని వల్ల భారత్‌కు అదనపు ప్రయోజనాలు లభించాయి. ఇలాంటి క్లిష్టమైన చర్చలు జరిపే క్రమంలో కూల్‌గా ఉండాలి. కొన్నిసార్లు సంయమనం కోల్పోయే పరిస్థితులు వచ్చినా నియంత్రించుకోవాలి" అని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయుష్ గోయల్ చెప్పారు.

వాణిజ్య చర్చలకు ఆత్మవిశ్వాసంతో భారత్

భారత్ ఇటీవల కాలంలో వాణిజ్య చర్చల్లో ఆత్మవిశ్వాసంతో పాల్గొంటోందని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. భవిష్యత్తులో మన దేశ మార్కెట్ 35 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందనే నమ్మకమే దీనికి కారణమన్నారు. బలమైన స్థితిలో ఉండి చర్చలు జరుపుతున్నట్లు చెప్పారు. భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ "మనది 4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ అని చెబుతున్నాను. భవిష్యత్తులో మనం అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా మారేనాటికి 35 ట్రిలియన్ డాలర్లకు చేరుకోవచ్చు. నేడు ఆ నమ్మకం భారత్‌లో బలంగా ఉంది" అని పేర్కొన్నారు. మరోవైపు భారత్–అమెరికా ట్రేడ్ డీల్‌తో రైతులు, పాడిపరిశ్రమకు ఎటువంటి నష్టం ఉండబోదని పీయూష్ గోయల్ భరోసాగా చెప్పారు. కొన్ని రంగాల్లో సున్నాశాతం సుంకాలు పోటీ తత్వాన్ని పెంచుతాయన్నారు.

## రష్యా నుంచి చమురు కొనుగోళ్లు తగ్గుముఖం

రష్యా కంపెనీలు రోస్ నెఫ్ట్, లూక్ ఆయిల్‌లపై అమెరికా ఆంక్షలు అమల్లోకి వచ్చాక, రష్యా చమురు కొనుగోళ్లను భారత్ గణనీయంగా తగ్గించిందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. 2025 డిసెంబరులో ప్రతిరోజు సగటున 1.2 మిలియన్ బ్యారెళ్ల రష్యా చమురును భారత్ కొనుగోలు చేసింది. అంతకుముందు 2023 మే నెలలో రోజుకు 2.1 మిలియన్ బ్యారెళ్ల రష్యా చమురును భారత్ కొనేది. ఇక 2026 జనవరి నెలలో రోజుకు 1 మిలియన్ బ్యారెళ్ల కంటే తక్కువ చమురును రష్యా నుంచి భారత్ కొనుగోలు చేసింది. అమెరికా విధించిన తాజా షరతు ప్రకారం, ఇకపై రష్యా నుంచి చమురు కొనుగోళ్లను సగానికి సగం భారత్ తగ్గించే సూచనలు ఉన్నాయని అంటున్నారు. 2022 ఫిబ్రవరిలో రష్యా – ఉక్రెయిన్ యుద్ధం మొదలైంది. అప్పటి నుంచి రష్యాపై అమెరికా, ఐరోపా దేశాలు ఆంక్షల పర్వాన్ని కొనసాగిస్తున్నాయి. అయినప్పటికీ 2025 సంవత్సరం చివరి వరకు రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ కొనసాగించింది. సాధారణం కంటే చౌక ధరలకే రష్యా ముడి చమురును భారత్ రిఫైనరీలు కొనుగోలు చేశాయి. కాగా, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను ఆపేందుకు భారత్ అంగీకరించిందని ఇటీవలే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇందుకు ప్రతిగా భారత వస్తు, ఉత్పత్తులపై గతంలో విధించిన 25 శాతం సుంకాన్ని రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు.జులై వరకు భారత్‌కు రష్యా చమురు సప్లై కొనసాగొచ్చు "భారత్ – అమెరికా ట్రేడ్ డీల్ ఫలితంగా, వెంటనే రష్యా చమురు సప్లైలను భారత్ ఆపేసే అవకాశాలు లేవు. రానున్న 8 నుంచి 10 వారాల పాటు రష్యా నుంచి భారత్‌కు భారీగా ముడి చమురు సప్లై జరిగే ఛాన్స్ ఉంది. ఆ చమురు అందడం భారతదేశ రిఫైనరీల వ్యవస్థకు చాలా కీలకం. భారత రిఫైనరీలకు చాలా చౌకగా రష్యా చమురు లభిస్తోంది. ఈ సంవత్సరం జులై నెలవరకు రష్యా నుంచి భారత్‌కు చమురు సప్లైలు నిలకడగానే ఉండొచ్చు. కొంతకాలం పాటు రష్యా చమురు సప్లైలను భారత్ ఆపకపోవచ్చు" అని వాణిజ్య వ్యవహారాల పరిశీలక సంస్థ కెప్లర్‌కు చెందిన నిపుణుడు సుమిత్ రితోలియా అంచనా వేశారు.

## బంగ్లాదేశ్ ఎన్నికలు ఓ నాటకం

రాబోయే ఎన్నికలపై హసీనా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ ఎన్నికలను ఓ నాటకంగా ఆమె అభివర్ణించారు. దేశంలోని అతిపెద్ద రాజకీయ పార్టీ అయిన అవామీ లీగ్‌ను పోటీ చేయకుండా నిషేధించి నిర్వహించే ఎన్నికలకు ప్రజాస్వామ్య విలువ ఉండదన్నారు. ఈ ఎన్నికల ద్వారా ఏర్పడే ఏ ప్రభుత్వానికైనా ప్రజల పూర్తి మద్దతు ఉండదని, ఫలితంగా అది అధికారిక సంక్షోభాన్ని ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం ఏ పరిణామాలు ఉన్నాయో అంతర్జాతీయ సమాజం కూడా అలాగే గుర్తిస్తుంది. గుర్తిస్తూనే ఉంటుంది. ఈ ఎన్నికలు ఒక అక్రమ వ్యవస్థకు చట్టబద్ధత కల్పించడం కోసం ఆడుతున్న నాటకం. ఈ ఎన్నికలు ప్రజాస్వామ్య ఆకాంక్షల వాస్తవ వ్యక్తీకరణలు కావు. అవామీ లీగ్‌పై నిషేధాన్ని సమర్థించే గొంతులన్నీ అక్రమ పాలన ద్వారా లబ్ధి పొందే వారే.

## 'నక్సలిజం'పై అమిత్ షా కీలక భేటీ

దెబ్బతీయడం, లొంగుబాటు పాలసీల వంటివి నక్సలిజంపై పోరాటంలో సత్ఫలితాలు ఇచ్చాయి" అని అమిత్ షా తెలిపారు. నిర్దేశించుకున్న గడువులోపు నక్సలిజాన్ని నిర్మూలిస్తామని పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఒడిశా, మహారాష్ట్ర, ఝార్ఖండ్ రాష్ట్రాల అధికారులు, కేంద్ర సంస్థలు, భద్రతాబలగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మావోయిస్టులపై కేంద్రం కొన్నేళ్లుగా ఉక్కుపాదం మోపుతోంది. నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలు తీవ్రతరం చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గతేడాది జనవరి నుంచి ఛత్తీస్‌గఢ్‌లో ఆయా ఎన్‌కౌంటర్‌లలో నంబాల కేశవరావు వంటి అగ్ర నేతలు సహా 500 మందికిపైగా మావోయిస్టులు హతమయ్యారు. అదే వ్యవధిలో రాష్ట్రంలో దాదాపు 1,900 మంది నక్సలైట్లు అరెస్టయ్యారు. 2,500 మందికి పైగా లొంగిపోయారు.

# ప్రజాభివృద్ధి కెరటం కాంగ్రెస్ పార్టీ

**వైరా ఫిబ్రవరి 8(, భద్రాద్రి న్యూస్ )**
ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ గెలుపే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వైరా నియోజకవర్గ శాసనసభ్యులు రామదాసు నాయక్ వైరాలో అయ్యప్ప స్వామి టెంపుల్ దగ్గర నుంచి భారీ జన సమూహంతో రోడ్ షోను వైరా రింగ్ రోడ్డు వరకు ఆటపాటలతో నృత్యాలతో సాగింది. అనంతరం రింగ్ రోడ్ లో ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ అధ్యక్షతన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. నేను చిన్నప్పటి నుంచి వైరా వాసిగా, వైరాలో చదువుకున్నవాడిగా విద్యాలయాలు, ఉద్యానవనాలు, దేవాలయాలు, ప్రజల స్థితిగతులు చూసి ఉన్నవాడిని వైరా పట్టణాన్ని అభివృద్ధి చేసుకునే బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉన్నది ఈ ఈ పట్టణాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటానని అన్నాడు. వైరా



పట్టణాభివృద్ధిని ఎవరు ఎదుర్కొంటారు నిన్ను చూస్తా అని అన్నారు. గతంలో వైరాలో జరిగిన అభివృద్ధి మొత్తం కూడా కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగినది అని అన్నారు. 25 ఎకరాలలో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తాము అని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, సిరి వ్యాపారులకు షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు. జనాభా దశమ ప్రకారం 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని అన్నారు. రోడ్లు, డ్రైనేజీలు ప్రాణాలకు బద్ధకంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. భవిష్యత్తు తరాలకు మోడ్రన్ వైరా పట్టణంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ వైరా పట్టణంలో అభివృద్ధి శంకుస్థాపన ఏది జరిగినా అది కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పార్టీ అని గతంలో టిఆర్ఎస్ పార్టీ హయాంలో 10 సంవత్సరాలు పరిపాలించిన ఎలాంటి అభివృద్ధి లేదని అన్నారు. వైరాలో శాంతి కాలనీ, ఎస్సీ కాలనీ, ఎస్టి కాలనీ అన్నీ కూడా కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కాలేజీ కూడా కాంగ్రెస్ హయాంలో జరిగిందని అన్నారు ఇప్పటివరకు ఆరు గారెంటీలను ప్రజలందరికీ చేరువైనదని అన్నారు. ఆధునిక వసతులతో స్మశాన వాటికలు, ముస్లిం సోదరులకు మైనార్టీ సోదరులకు బడ్జెట్ పెంచామని ఆ దశగా నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని తెలిపారు. మీరందరూ కూడా వచ్చే ఎలక్షన్లలో వైరా మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ





కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూతి సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్, బుర్ర రాజశేఖర్, ములపాటి సీతారాములు, డాక్టర్ కాప మురళీకృష్ణ కాంగ్రెస్ పార్టీ జిల్లా అనుబంధ సంఘ నాయకులు ఎదునూరి సీతారాములు, మండల నాయకులు పమ్మి ధర్నా రాజశేఖర్ ఉండు శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ అభ్యర్థుల గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదు

**- డబ్బు రాజకీయాలకు చెక్ పెడదాం**
**- జనరంజక పాలనకు సిపిఐ అభ్యర్థులను గెలిపిద్దాం**
**- ఇంటింటికీ చేరిన ఎర్రబాట ప్రచారం**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా**

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 8(భద్రాద్రిన్యూస్):** కొత్తగూడెం కార్పొరేషన్'కు జరుగుతున్న పాలకవర్గం ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థుల గెలుపులి ఏ శక్తి అడ్డుకోలేదని, డబ్బు రాజకీయాలకు ఈ ఎన్నికలు చెక్ పెట్టనున్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కొత్తగూడెం పట్టణ పరిధిలోని 53, 59, 60, 15, 49 డివిజన్లలో జరిగిన ఇంటింటి ప్రచారం, రోడ్ షోల్లో పాల్గొన్నారు. ప్రధాన సెంటర్లలో జరిగిన సమావేశాల్లో మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రత్యక్షమయ్యే నాయకులతో ప్రజలకు ఒరిగేదేమీలేదని, వారి మోసపూరిత మాటలు, శుష్కవాగ్దానాలు నమ్మి మోసపోవద్దన్నారు. వందేళ్లుగా ప్రజల



మధ్యవుంది సేవలందిస్తున్న సిపిఐని ప్రజలు ఆదరించి స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సహకారంతో మరింత అభివృద్ధిని సాధించుకునేందుకు విజ్ఞతతో ఓటు వేయాలన్నారు. జనరంజక పాలన సిపిఐతోనే సాధ్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అభ్యర్థులు బండి నర్సింహా, ఇమ్రాన్



మహమ్మద్, బేత అనంతలక్ష్మి, కనుకుంట్ల శాంతి, బోయిన విజయ్ కుమార్, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# కార్పోరేషన్ సమగ్రాభివృద్ధి సిపిఐతోనే సాధ్యం

**- అభివృద్ధిని చూసి ఓటేయ్యండి**
**- ప్రతీ గడపకు సంక్షేమ ఫలాలు అందిస్తాం**
**- ప్రలోబాలతో సిపిఐని ప్రజల నుండి దూరం చేయలేరు**
**- కార్పోరేషన్ తొలిపీఠం సిపిఐ దే : - కూనంనేని**



**కొత్తగూడెం టౌన్ ,ఫిబ్రవరి 8 (భద్రాద్రిన్యూస్) :-** సిపిఐ అభ్యర్థులను గెలిపించడం ద్వారా కార్పోరేషన్ సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని, అవినీతి రహిత పాలన కేవలం కమ్యూనిస్టులతోనే చేకూరుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. కార్పోరేషన్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం 26,50,54 డివిజన్లలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేని తో పాటు అభ్యర్థులకు మహిళలు హారతులు పట్టి అడుగడుగునా ఘన స్వాగతం పలికాలు. అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ కూనంనేని మాట్లాడుతూ తనను రెండు సార్లు ఎంఎల్ఎ గా ఆశీర్వదించారని, పెద్ద ఎత్తున అభివృద్ధి నిధులను తెచ్చి ఈ ప్రాంతాభివృద్ధికి పాటుపడుతున్నట్లు తెలిపారు. ప్రతీ గడపకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని చెప్పారు. కమ్యూనిస్టులతో సమగ్రాభివృద్ధి సాధ్యమని, సిపిఐ అభ్యర్థుల గెలుపు ద్వారా కార్పోరేషన్పై ఎర్రజెండా ఎగురవేద్దామన్నారు. నిత్యం ప్రజలతో ఉండే వారికే ప్రజా సమస్యల పై పట్టు ఉంటుందని, వాటి పరిష్కారానికి పోరాటాలు చేస్తారని, ఓట్లు అడిగేందుకు ఎన్నికల సమయంలో కొందరు వస్తుంటారని, వారు మాయమాటలు చెప్పి ప్రలోబాలకు గురిచేసేందుకు ప్రయత్నిస్తారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓట్ల కోసం వచ్చే వారు ఎన్నికలు పూర్తయిన తర్వాత మళ్లీ కనిపించరని, సమస్యల కోసం విన్నవించుకుందామన్నా కనీసం ముఖం కూడా చూపించరన్నారు. పదువులున్నా లేకున్నా ప్రజలతో నిత్యం ఉండేది ఎర్రజెండానే అని, ఆ ఎర్రజెండాను కార్పోరేషన్ పై ఎగురవేయడం ద్వారా ప్రజలకు సుపరిపాలన అందుతుందన్నారు. ఎవరు ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజల నుండి ఎర్రజెండాను ఎవ్వరూ దూరం చేయలేరని



తెలిపారు. కార్పోరేషన్ కావడం ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ఉద్యోగులకు జీతాలు పెరుగుతాయని, పరిశ్రమలు రావడంతో ఆర్థిక శక్తి మెరుగు పడుతుందని, ఇది ఈ ప్రాంతానికి వరమని చెప్పారు. ఈ ఎన్నికలు అహంకారానికి ఆత్మ గౌరవానికి మధ్య జరగుతున్నాయని, ఎవరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా కార్పోరేషన్ పై ఎగిరేది ఎర్రజెండానే అన్నారు. ఈ కార్యక్రమాల్లో అభ్యర్థులు దాసరి శ్రీనివాస్, ఎర్ర లింగేశ్వర్, పల్లపోతు భాగ్యలక్ష్మీ, సిపిఐ నాయకులు కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్య శ్రీను, గెద్దాడు నగేష్, నేరెళ్ల రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న ఈ ఎల్ వి ఫౌండేషన్ భాస్కర్ అన్న

**- ఆపదలో ఉన్న వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటా: ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ ఈ ఎల్ వి భాస్కర్**



**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 08 (భద్రాద్రి న్యూస్) :** సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామానికి చెందిన పగిల్ల చంద్రయ్య నేడు మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఈ ఎల్ వి భాస్కర్ అన్న దహన సంస్కారాల కోసం పదివేల రూపాయలు అందజేయడం జరిగింది , ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ అన్న చేసిన మానవతా సహాయానికి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో సర్వేల్ ఉపసర్పంచ్ కట్కూరి భాస్కర్, గుండె మల్లేష్ యాదవ్ ,కట్కూరి వెంకటేష్ ,నందగిరి జగత్ ,పగిల్ల యాదయ్య, నరసింహ ,జంగయ్య సురేష్ ,సిలివేరు శివ, ఈ ఎల్ వి టిమ్ సభ్యులు తదితరలు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి.... అండగా ఉంటా : ఎస్ వి ఆర్ కె ఆచార్యులు

**- 39వ వార్డు దుమ్ము లేపిన కాంగ్రెస్ అభ్యర్థి**

**పాల్వంచ ఫిబ్రవరి 8,(భద్రాద్రి న్యూస్)** మున్సిపాలిటీ 39వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఎస్వీఆర్కే ఆచార్యులు ప్రచారం హోరెత్తింది. ప్రజల నుంచి విస్తృత స్పందన లభించడంతో ప్రచారం మొత్తం ఉత్సాహంగా సాగింది. మహిళలు, పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారానికి మద్దతు పలికారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను నేరుగా కలుసుకుంటూ, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలను వివరించారు. వార్డ్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పుడూ ముందుంటామని అభ్యర్థి ఎస్ ఆచార్యులు హామీ ఇచ్చారు. ప్రజల మధ్య నుంచి మంచి ఆదరణ లభించడంతో పాటు, "కాంగ్రెస్తోనే అభివృద్ధి సాధ్యం" అనే నినాదాలు మార్మోగాయి. మహిళలు ప్రత్యేకంగా ముందుకు వచ్చి ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. యువత కూడా ఉత్సాహంగా నినాదాలు చేస్తూ ప్రచారానికి ఊపునిచ్చింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు. 39వ వార్డు కాంగ్రెస్ గెలుపు ఖాయమనే నమ్మకం కార్యకర్తల్లో స్పష్టంగా కనిపించింది.




## ఫిబ్రవరి 10న జాబ్ మేళా నిర్వహణ

**- జిల్లా ఉపాధికల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్**
**- వన్ ఇన్సూరెన్స్ ఖమ్మం సంస్థలో 15 ఉద్యోగ ఖాళీల భర్తీకి జాబ్ మేళా నిర్వహణ**

**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి8 ( భద్రాద్రి న్యూస్):** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం వన్ ఇన్సూరెన్స్ సంస్థలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 10న మంగళవారం ఉదయం 10 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధికల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 21-35 సంవత్సరాల వయస్సు, ఏదేని డిగ్రీ అర్హత కలిగి ఖమ్మంలో పని చేసే విధంగా ఫీల్డ్ సేల్స్, రిలేషన్షిప్ మేనేజ్మెంట్, బేసిక్ రిస్క్ అడ్వైజరీ గా ఉద్యోగాల కొరకు జాబ్ మేళాకు హాజరు కావాలని, ఎంపికైన వారికి వార్షిక వేతనం 2.4 లక్షల నుండి 3.5 లక్షల వరకు ఉంటుందని, అలాగే పనితీరు ఆధారిత ప్రోత్సాహకం, చట్టబద్ధమైన ప్రయోజనాలు వర్తిస్తాయని, ఆసక్తి, అర్హత గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధికల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మీ ముందుకు మీ బిడ్డగా వచ్చా ఒక్కసారి అవకాశం ఇవ్వండి

***- 3వ డివిజన్ అభ్యర్థి ధర్మసోత్ సుజాత..***



**పాల్వంచ, ఫిబ్రవరి8 ఫిబ్రవరి8 ( భద్రాద్రి న్యూస్):** మీ బిడ్డగా మీ ముందుకు వచ్చానని మూడవ డివిజన్ స్వాతంత్ర అభ్యర్థి ధర్మసోత్ సుజాత అన్నారు. ఆదివారం ప్రచారంలో భాగంగా డివిజన్ అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తానని బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని డివిజన్ వాసులను అభ్యర్థించారు. ముత్యాలమ్మ గుడి అభివృద్ధి కోసం కృషి చేస్తానని. యువతకు క్రీడా మైదానం ఏర్పాటు కోసం ముందుంటానని. డ్రైనేజీలు, సిసి రోడ్ల నిర్మాణానికి పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసి చూపెడతానని, ప్రభుత్వ పాఠశాలలో బెంచుల ఏర్పాటుకు కృషి చేస్తానని అర్హులైన వితంతు, వికలాంగుల, వృద్ధాప్య పింఛన్ కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని అర్హులైన అందరికీ అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. పార్టీలకతీతంగా అభ్యర్థిని చూసి ఓటు వేయాలని మీ ఇంటి ఆడబిడ్డగా మీ ముందుకు వచ్చానని ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బానోత్ విజయ్ కుమార్, బోడ నాగరాజు కోయల ప్రశాంత్, భూక్య నాగేంద్ర, భూక్యమణి, నునవత్ సాయికిరణ్, ధరావత్ మంజుల, స్పందన, దివ్య, పార్వతి తదితరులు పాల్గొన్నారు.



## ఆడబిడ్డను గెలిపించుకుంటాం డివిజన్ వాసులు ..

**- ఇంటింటి ప్రచారంలో ఐదవ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి నూకల సరిత..**

**పాల్వంచ ,ఫిబ్రవరి08 ఫిబ్రవరి8 ( భద్రాద్రి న్యూస్):** కొత్తగూడెం మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఐదవ డివిజన్ కాలనీవాసులు కాంగ్రెస్ అభ్యర్థి నూకల సరితకు అండగా ఉంటామని నువ్వు మా ఇంటి బిడ్డవి నిన్ను గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఆదివారం ఇంటింటి ప్రచారంలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల, జిల్లా నాయకులు ఆధ్వర్యంలో ప్రచారం జోరుగా నిర్వహిస్తూ ఓట్లని అభ్యర్థించారు. అందులో భాగంగా ప్రచారంలో మహిళలు హారతులతో స్వాగతం పలికి నువ్వు మా ఇంటి బిడ్డ నిన్ను కచ్చితంగా గెలిపించుకుంటామని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలను అమలు చేస్తావని నమ్మకంతో గెలిపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు పొంగులేటి , తుమ్మల బట్టి ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి చెందుతుందని మరింత డివిజన్ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని రాష్ట్ర నాయకులు కాలనీవాసులను కోరారు.




## అభివృద్ధి చేసి చూపిస్తా ఒక్కసారి అవకాశం ఇవ్వండి

***- 44వ వార్డు దుమ్ము లేపిన కాంగ్రెస్ అభ్యర్థి గుండు రవి***



**పాల్వంచ ఫిబ్రవరి 8, ఫిబ్రవరి8 ( భద్రాద్రి న్యూస్):** కొత్తగూడెం మున్సిపాలిటీ 44వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గుండు రవి ప్రచారం హోరెత్తింది. ప్రజల నుంచి విస్తృత స్పందన లభించడంతో ప్రచారం మొత్తం ఉత్సాహంగా సాగింది. మహిళలు, పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారానికి మద్దతు పలికారు. ఆదివారం ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను నేరుగా కలుసుకుంటూ, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలను వివరించారు. వార్డ్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పుడూ ముందుంటామని అభ్యర్థి గుండు రవి హామీ ఇచ్చారు. ప్రజల మధ్య నుంచి మంచి ఆదరణ లభించడంతో పాటు, "కాంగ్రెస్తోనే అభివృద్ధి సాధ్యం" అనే నినాదాలు మార్మోగాయి. మహిళలు ప్రత్యేకంగా ముందుకు వచ్చి ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా అభివృద్ధి చెందుతుందని. ప్రచారంలో యువత కూడా ఉత్సాహంగా నినాదాలు చేస్తూ ప్రచారానికి ఊపునిచ్చింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు. 44వ వార్డు కాంగ్రెస్ గెలుపు ఖాయమనే నమ్మకం కార్యకర్తల్లో స్పష్టంగా కనిపించింది.

# పేరుపల్లి గురవమ్మ తల్లి గుడికి బోర్ వేయించిన పర్సా కుటుంబం

**కారేపల్లి ఫిబ్రవరి 8 భద్రాద్రి న్యూస్ రాములు ):** పేరుపల్లి గ్రామంలో వెలసిన శ్రీ గురవమ్మ తల్లి జాతర సందర్భంగా భక్తులకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు పర్సా కుటుంబం గొప్ప సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గ్రామంలోని ముదిరాజు యువకులు జలబిందెల కార్యక్రమం కోసం నీళ్లు తీసుకెళ్లే పాత బావి కాలక్రమేణా పూడిపోవడంతో, అమ్మవారి జాతర సమయంలో జలబిందెలు, బలి అన్నం వంట కార్యక్రమాలకు నీటి అవసరం తీవ్రంగా ఏర్పడింది. ఈ విషయాన్ని గమనించిన పర్సా కుటుంబ సభ్యులు తమ అమ్మానాన్నలు సూర్యప్రకాశ్, ఛాయాదేవి జ్ఞాపకార్థంగా గురవమ్మ తల్లి గుడి ఆవరణలో నూతనంగా బోర్ వేయించారు. ఈ సేవా కార్యక్రమంతో జాతర సమయంలో భక్తులకు తాగునీరు, వంట అవసరాలకు నీటి సమస్య లేకుండా ఏర్పాట్లు జరిగాయి. ఈ సందర్భంగా గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు పర్సా కుటుంబానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సా కుటుంబ సభ్యులతో పాటు రాధాకృష్ణ, హేమచందర్ రావు, ప్రకాష్ దత్తు (సాయి), శేషగిరి రావు, రాఘవేంద్ర రావు, కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు, బానోత్ వీరభద్రం, సముద్రాల వీరన్న, అలాగే గ్రామ పెద్దలు పులకాని సత్తిరెడ్డి, మద్యనపు శ్రీను, భోగిని రంగయ్య, రాయల సురేష్, తానం శ్రీనివాస్ రెడ్డి, అప్పారావు, అజ్మీరా తవూరియా, ముక్క సీతారాములు, బుగ్గ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల



**కారేపల్లి, ఫిబ్రవరి 08 (భద్రాద్రి న్యూస్):**
సింగరేణి మండలం గుట్టకిందగుంపు గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన సర్పంచ్ ఉండం రాఘవులు మనవరాళ్ల ఓణీల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను ఆప్యాయంగా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సంప్రదాయాలను కాపాడుకుంటూ కుటుంబ బంధాలను మరింత బలపర్చే ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. చిన్నారుల భవిష్యత్ ఉజ్వాలంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గిద్దేవారిగూడెం సర్పంచ్ ఈసాల వెంకటేశ్వర్లు, జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ షబ్బీర్, గుట్టకిందగుంపు ఉపసర్పంచ్ పఠాన్ ఖాసీం ఖాన్, లక్ష్మీనర్సు, యాకుబ్ తదితర ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం గ్రామంలో ఆత్మీయ వాతావరణంలో ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది

# బీజేపీ, కాంగ్రెస్ రెండూ ఒక్కటే

### – రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర



**కొత్తగూడెం అర్బన్, ఫిబ్రవరి 08 ( భద్రాద్రి న్యూస్ ):** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీలు రెండూ కూడా ఒక్కటేనని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మండి పడ్డారు. ఆదివారం కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ప్రచారలో అయన మాట్లాడారు. రెండు పార్టీలు ప్రాంతీయ పార్టీలను ఎదగకుండా తొక్కేయాలని చూస్తుంటాయని అన్నారు. కొత్తగూడెం 28వ డివిజన్ గొల్లగూడెం రైటర్స్ బస్తీలో పార్టీ అభ్యర్థి మీసాల రాజేష్ గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో హాజరైన స్థానికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. బీసీల పట్ల కాంగ్రెస్, బీజేపీల వైఖరిని నిలదీశారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని హామీనిచ్చి కాంగ్రెస్ నాయకులు మోసగించారని ఆవేదన చెందారు. బీసీని ముఖ్యమంత్రి చేస్తామని వాగ్దానం చేసిన బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉండి కూడా పార్లమెంటులో చట్టం చేయడం ద్వారా రిజర్వేషన్లు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. ఈ రెండు జాతీయ పార్టీల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ తెలంగాణ గొప్పగా అభివృద్ధి చేసిన కేసీఆర్ నాయకత్వాన్ని మరింత శక్తివంతం చేద్దామన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతామహాలక్ష్మి, కాపు కృష్ణ, లక్కినేని సురేందర్, హరిసింగ్ నాయక్, రాజేష్ (కన్ని) తదితరులు పాల్గొన్నారు.

# గుగులోత్ లక్ష్మక్క సంస్మరణ సభ

**గుండాల, ఫిబ్రవరి 08, భద్రాద్రి న్యూస్:**
గుండాల మండలం జగ్గు తండా గ్రామంలో కామ్రేడ్ గుగులోత్ లక్ష్మక్క సంస్మరణ సభసందర్భంగా కాచనపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ జరుపుల కిషన్ అధ్యక్షతన సిపిఐ ఎంఎల్ న్యూడేమోక్రసీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్ అన్న గుగులోత్ లక్ష్మక్క గురించి వివరిస్తూ కామ్రేడ్ బాటన్న కోటన్న శంకర్ అన్న భాస్కర్ అన్న ఎల్లన్న లలిత అక్క రంగవల్లి లాగా ఆయుధం పట్టి ప్రజల కోసం పనిచేయలేదు కానీ టేకులపల్లి నుండి జీవనోపాధికై కాచనపల్లి చేరుకొని అన్నల సహాయంతో పొడు వ్యవసాయం ద్వారా కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం కొనసాగించడం మూలంగా వారి బంధు మిత్రులు అనేక కుటుంబాలు కాచనపల్లి వచ్చి ఈనాడు జగ్గు తండా గ్రామంలో సుమారు 200 కుటుంబాలు అభివృద్ధి చెందడానికి ప్రేరణ ఇచ్చింది వీరి జీవన ఆధారానికి ప్రధాన భూమిక పోడుభూమి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కల్పించిందేనని గ్రామ ప్రజలు మొదట గుర్తించాలన్నారు ఈనాడు విప్లవ పార్టీలు అనేక కారణాలతో చీలికలు కావడం మన దురదృష్టకరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేస్తుందన్నారు కారణం ఆనాడు పదో తరగతి పాసైన పేలు అయినా మన గిరిజన జాతికి ఉద్యోగాలు కల్పించేది కానీ ఈనాడు మన పిల్లల్ని యూకేజీ నుండే సంవత్సరానికి 20000 రూపాయలు ఫీజులు కట్టి ఇంటర్ డిగ్రీ పిజీ బీటెక్ ఎంటెక్ ఇట్లా పెద్ద పెద్ద చదువులు చదివి ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా జీవనం కొనసాగిస్తున్నారు ప్రభుత్వాలు అన్ని రంగాలలో కాంట్రాక్ట్ బేసిక్ పైనే ఉద్యోగాలు ఇస్తున్నవి ప్రభుత్వ పరిశ్రమలను కర్మాగారాలను బడా బడా కార్పోరేట్ కంపెనీలకు దారాదత్తం చేసి ప్రైవేటీకరణ అభివృద్ధికి మూలం అని గొప్పలు పలుకుతున్నది జీవించడానికి రెండెకరాల పోడునరికితే ఫారెస్ట్ అధికారుల ద్వారా కేసులు పెట్టిస్తున్నది అదే ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో అడివిలో నివసిస్తున్న ఆదివాసులను గ్రామాలకు గ్రామాలుగే సమూలంగా నిర్మూలించి మైనింగ్ పేరుతో అనేక అటవీ సంపదను ఔషధ మొక్కలను నదులను సమాధి చేస్తున్నవి కాబట్టి అధికార పార్టీల పన్నాగాలను



ప్రజలు గుర్తించాలని అన్నారు ఈ సభలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యదర్శి కామ్రేడ్ ఊక్లా ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా కార్యదర్శి కోరం వెంకటేశ్వర్లు( గణేష్) ప్రజా పందా మాస్ లైన్ పార్టీ నాయకులు యనగంటి రమేష్ ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ రామ్ చందర్ ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి చారు కవిత రాష్ట్ర కోశాధికారి కోరం కాంతమ్మ రాష్ట్ర కమిటీ సభ్యురాలు భాగ్యక్క తదితరులు మాట్లాడి కామ్రేడ్ గుగులోత్ లక్ష్మక్కకు జోహార్లు అర్పించి నారు అనంతరం ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు నాయకులు కాచనపల్లి అమరవీరుల స్థూపాన్ని సందర్శించారు

# లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం, జాతర గోడ పోస్టర్ ఆవిష్కరణ

**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 08 (భద్రాద్రి న్యూస్) :-**
అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీ పరిధిలోగల గొల్లగూడెం గ్రామంలోని గుట్ట మీద వెలసిన శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి మరియు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం అనాది కాలంగా ప్రతియేటా మహాశివరాత్రి పర్వదినం రోజున ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది అట్టి కళ్యాణ మహోత్సవ వాల్ పోస్టర్ ను ఆలయ కమిటీ వారు విడుదల చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుర్వి రాజు గౌడ్ మాట్లాడుతూ... అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీలోని గొల్లగూడెం గుట్టమీద ఉన్న బ్రహ్మసూత్ర శివలింగం ఎంతో మహిమగల శివలింగమని, ఒక భక్తుడు సాధారణ శివలింగాన్ని 1000 సార్లు దర్శించుకుంటే ఎంత పుణ్యం వస్తుందో గొల్లగూడెం గుట్ట మీద ఉన్న శివాలయంలోని బ్రహ్మసూత్ర శివలింగాన్ని ఒక్కసారి దర్శనం చేసుకుంటే అంత పుణ్యం లభిస్తుందని సుర్వి రాజు గౌడ్ గారు భక్తులకు తెలియజేశారు ఎన్నో ఏళ్లుగా మహాశివరాత్రి పర్వదినాన ఇక్కడ కళ్యాణం ఈ ఆలయ కమిటీ వారిచే అంగరంగ వైభవంగా జరిపించడం అనేది ఆనవాయితీగా వస్తుంది,భవిష్యత్తులో ఈ ఆలయ అభివృద్ధి కోసం తమవంతుగా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు ఈసారి మహాశివరాత్రి పర్వదినం రోజు అనగా ఈనెల 15వ తారీకు రాత్రి 9:00 గంటలకు జరగబోయే కళ్యాణ మహోత్సవానికి అల్లందేవిచెర్వు,నాగంవారిగూడెం,గొల్లగూడెం గ్రామాలతో పాటుగా చుట్టుపక్కల ఉన్న గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ఆ భగవంతుని ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గోధుమ గడ్డ జంగారెడ్డి, సామ వెంకట్ రెడ్డి ముక్యర్ల స్వామి యాదవ్,సుర్వి నరేష్ గౌడ్,సామ రఘుమారెడ్డి,పాటి రుక్మారెడ్డి,సురుగూరి అంజిరెడ్డి,సురుగూరి మల్లారెడ్డి, సుర్వి లింగస్వామి గౌడ్,పాటి నర్సిరెడ్డి, గుండు జంగయ్య గౌడ్,గోధుమగడ్డ



లింగారెడ్డి,గోధుమగడ్డ రాంరెడ్డి, సుర్వి వెంకటేష్ గౌడ్ గోధుమగడ్డ జనార్ధన్ రెడ్డి,గోధుమగడ్డ యాదిరెడ్డి,సురుగూరి జంగారెడ్డి,గోధుమగడ్డ మారారెడ్డి,గోధుమగడ్డ జంగారెడ్డి,గోధుమగడ్డ రంజిత్ రెడ్డి, గోధుమగడ్డ మోహన్ రెడ్డి,అంతటి నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి గెలుపే లక్ష్యంగా 'సింగరేణి' సైన్యం కదనరంగం!

**- వైరా 12వ డివిజన్‌లో కాంగ్రెస్ జోరు**

**- ఇంటింటి ప్రచారంతో ఉర్రూతలూగుతున్న కేడర్**

**కారేపల్లి ఫిబ్రవరి 8 (భద్రాద్రి న్యూస్ రాములు ):-**
వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం రోజురోజుకీ ఊపందుకుంటోంది. ముఖ్యంగా 12వ డివిజన్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మెట్టపల్లి కృష్ణవేణి విజయం లక్ష్యంగా సింగరేణి మండలం నుంచి పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో రంగంలోకి దిగాయి. నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్‌కు అనుకూల వాతావరణం నెలకొనడంతో, ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యకర్తలు ప్రచారాన్ని ఉధృతంగా కొనసాగిస్తున్నారు.

**ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పిలుపుతో కదిలిన కాంగ్రెస్ కేడర్**
వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ 12వ డివిజన్ బాధ్యతలను సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులకు అప్పగించడంతో ప్రచార వేడి మరింత పెరిగింది. ఎమ్మెల్యే సూచనలను శిరసావహిస్తూ, కృష్ణవేణిని భారీ మెజారిటీతో గెలిపించాలనే లక్ష్యంతో నాయకులు పకడ్బందీ ప్రణాళికలు అమలు చేస్తున్నారు.

**క్షేత్రస్థాయిలో ప్రచార హోరు**
సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అందుతున్న లబ్ధిని గుర్తుచేస్తూ, రానున్న ఉప ఎన్నికల్లో కృష్ణవేణికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటనతో రెట్టింపైన ఉత్సాహం**
ఆదివారం వైరా నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటన పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలకు నమ్మకం పెరిగిందని నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**సింగరేణి మండలానికి 12వ డివిజన్ బాధ్యతలు**



కృష్ణవేణి గెలుపు కోసం సింగరేణి మండల కాంగ్రెస్ శ్రేణులు ఏకమయ్యాయి. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దిశానిర్దేశంలో ప్రచారం ముమ్మరంగా సాగుతుండగా, డిప్యూటీ సీఎం పర్యటనతో వైరాలో కాంగ్రెస్ శ్రేణుల్లో సంబర వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గుగులోతు రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షర్పు వీరభద్రం, గుగులోతు రమేష్, నెరళ్ల వెంకటేశ్వర్లు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 'మున్సిపల్' ప్రచారంలో.. కారు జోరు

### - అభ్యర్థుల విజయం కోసం దూసుకెళ్తున్న బీఆర్ఎస్ సీనియర్ నేతలు

**కొత్తగూడెం అర్బన్, ఫిబ్రవరి 08 ( భద్రాద్రి న్యూస్ ):** భద్రాద్రి జిల్లాలో మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రచారం హోరెత్తుతోంది. నామినేషన్ల దాఖలు ప్రక్రియకు ముందే ఎన్నికల ప్రచారం ప్రారంభించిన బీఆర్ఎస్.. పోలింగ్ సమయం సమీపిస్తుండడంతో వేగం పెంచింది. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ సహా మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ జెండాలు ఎగురవేయాలనే




లక్ష్యంతో ఆ పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు ముందుకుసాగుతున్నారు. వ్యూహ ప్రతివ్యూహాలతో ప్రత్యర్థి పార్టీల కంటే ముందువరుసలో ఉన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా రాష్ట్ర అధినాయకత్వం ప్రతి మున్సిపాలిటీకి ప్రత్యేక ఇన్‌చార్జులను నియమించింది. అభ్యర్థుల విజయానికి ప్రత్యేక కార్యాచరణను రూపొందించింది. ఎన్నికల నిర్వహణలో అనుభవం ఉన్న సీనియర్ నేతలకు మున్సిపల్ ఎన్నికల బాధ్యత అప్పగించడంతో పార్టీ అభ్యర్థులకు మరింత భరోసా లభించినట్లయింది. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ గెలుపు బాధ్యతలను రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావులకు అప్పగించడంతో కార్పొరేషన్‌లోని 60 డివిజన్లలో పార్టీ అభ్యర్థుల విజయం కోసం వారు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల గురించి, గత బీఆర్ఎస్ సర్కారు చేసిన అభివృద్ధి గురించి ప్రతి ఓటరుకూ వివరిస్తున్నారు.

# వైరా రోడ్ షోలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం

### - మహిళా నాయకత్వాన్ని అభినందించిన ఉపముఖ్యమంత్రి

**కారేపల్లి ఫిబ్రవరి 8, (భద్రాద్రి న్యూస్):** వైరా నియోజకవర్గంలో మునిసిపాలిటీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రోడ్ షో మీటింగ్ విశేషంగా సాగింది. ఈ సందర్భంగా జూలూరుపాడు మండల మహిళా అధ్యక్షురాలు గూగులోత్ ప్రియాంక నాయక్, కారేపల్లి మండల మహిళా



నాయకురాలు గూగులోతు నాగవేణి డిప్యూటీ సీఎంను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా నాయకులుగా ప్రజాసేవలో చురుకైన పాత్ర పోషిస్తున్న ప్రియాంక నాయక్, నాగవేణిలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేకంగా అభినందించారు. పార్టీ బలోపేతానికి మహిళల భాగస్వామ్యం కీలకమని పేర్కొంటూ, వారి సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్ షోను విజయవంతం చేశారు. మహిళల ఉత్సాహభరిత పాల్గొనడం సమావేశానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

### కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించి కార్పొరేటర్‌గా గెలిపిస్తే

# డివిజన్ ను అభివృద్ధి చేస్తా

**- 13వ డివిజన్ బీఆర్ఎస్ అభ్యర్థి పిల్లి శోభా రాణి**

**- భద్రాద్రి జిల్లా బీఆర్ఎస్ ఇంచార్జ్ రేగా కాంతారావు పిల్లి శోభా రాణి విజయాన్ని కాంక్షిస్తూ డివిజన్ లో ఇంటింటి ప్రచారం**

**కొత్తగూడెం అర్బన్, ఫిబ్రవరి 08 ( భద్రాద్రి న్యూస్ ):** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కూటమి అభ్యర్థులు గెలిస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వంలో మార్పు వస్తుందని భద్రాద్రి జిల్లా బీఆర్ఎస్ ఇంచార్జ్ రేగా కాంతారావు అన్నారు. ఆదివారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ బీఆర్ఎస్ అభ్యర్థి పిల్లి శోభా రాణి విజయాన్ని కాంక్షిస్తూ 13వ డివిజన్ లో ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అలవిగాని హామీలతో మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టాలని కోరారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో బీఆర్ఎస్ అభ్యర్థులు స్పష్టమైన మెజార్టీతో గెలవబోతున్నారని, రాష్టంలోనే ఈ తీర్పు చర్చకు దారి తీస్తుందన్నారు. అధికారంలో ఉన్నామని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్‌కు ఓటర్లు ఎన్నికల సమయంలో తగిన రీతిలో బుద్ధి చెబుతారని అన్నారు. ఈ



రెండ్రోజులు బీఆర్ఎస్ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 13వ డివిజన్ లో స్థానిక ఓటర్లు ఓ చారిత్రాత్మక తీర్పు ఇవ్వబోతున్నారన్నారు. వచ్చే 2028 లో తెలంగాణ రాష్ట్రం లో బిఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. పిల్లి శోభా రాణి మాట్లాడుతూ... డివిజన్ ప్రజలు తనని ఆదరించి కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించి కార్పొరేటర్ గా గెలిపిస్తే డివిజన్ ను అభివృద్ధి చేస్తానని అన్నారు. రాజ్యసభ సభ్యులు వద్ది రాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర రావు, రేగాకంతరవు ఆశీస్సులతో రాష్ట్రం నుంచి ప్రత్యేక నిధులతో పనులను పూర్తి చేస్తానని, డివిజన్ ను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు తాన అహర్నిశలు కష్టపడి డివిజన్ లో మిగిలిపోయిన సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులతో



పాటు, అర్హులైన వారి పెన్షన్స్, ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సంఘాలకు పావలా వడ్డీకే రుణాలు ఇప్పించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. యువతీ యువకులకు ఆయ కులాల కార్పొరేషన్ రుణాలను ఇప్పించేందుకు కృసి చేస్తానని తెలిపారు. మన 13వ డివిజన్ సమస్యలను తీర్చేందుకు అధికారులతో సమన్వయం చేసుకొని అభివృద్ధి పథం వైపు నడిపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాధవిలత, పిల్లి కుమార్, బుట్టి పురుషోత్తం(బుడ్డి), వి. వినోద్, వెంకటేష్(తాపి మేస్త్రి), సుభద్ర మరియు బీఆర్ఎస్ కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

### ఖమ్మంకు చెందిన ఫోటోగ్రాఫర్‌కు

## జాతీయ స్థాయిలో గుర్తింపు

**- ఫోటోగ్రాఫర్ కేయస్ బాబాకు "యువ గురు పురస్కారం" అవార్డు.**




**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి8 (భద్రాద్రి న్యూస్):** ఉస్మానియా విశ్వవిద్యాలయం సమర్పణలో ఫోటో పరివార్ ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియన్ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ ఫెస్టివల్ లో ఖమ్మం కు చెందిన ఫోటోగ్రాఫర్ కేయస్ బాబా కు "యువ గురు పురస్కారం" ప్రధానం చేయడం జరిగింది. వెడ్డింగ్ ఫోటోగ్రాఫర్ గా ఉంటూనే తన రంగంలో ఉన్నవారికి వీడియో ఎడిటింగ్ మెలకువలు నేర్పించాలని కేయస్ బాబా ఆర్ట్స్ అకాడమీ స్థాపించి ఇప్పటివరకూ 14 బ్యాచ్ ల ద్వార రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా 115 మంది ఫోటోగ్రాఫర్స్ కి వీడియో ఎడిటింగ్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా హైదరాబాద్ కే బి ఆర్ కన్వెన్షన్ లో జరిగిన కార్యక్రమంలో జే ఎన్ టి యూ ఫైన్ ఆర్ట్స్ ప్రొఫెసర్ కమల్ రాయ్ గారి చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగింది. ఖమ్మం వాసి కి జాతీయ స్థాయిలో గుర్తింపు రావడంతో స్థానిక ఫోటోగ్రాఫర్స్ హర్షం వ్యక్తం చేసారు.

# పట్టణ ప్రగతి కాంగ్రెస్ తో మాత్రమే సాధ్యమవుతుంది

**- ఇల్లందు 11 12 13 వార్డులలో మల్లి బాబు యాదవ్ వినూత్న ప్రచారం**

**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 8 (భద్రాద్రి న్యూస్):-** పల్లెల అభివృద్ధితోపాటు పట్టణ ప్రగతి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే మాత్రమే సాధ్యమవుతుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో భూ అక్రమ దందాలు, పేదల ఇండ్లు తొలగించడం, సింగరేణి బొగ్గును అక్రమ మార్గాల్లో తరలించడం తప్ప ఇల్లందు మున్సిపాలిటీకి ఒరిగింది ఏమీ లేదని, మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రచారంలో భాగంగా ఓటర్లను ఉద్దేశించి అన్నారు. ఇల్లందు మున్సిపాలిటీలో నామినేషన్ ప్రక్రియ పూర్తయిన దగ్గర నుండి రాజకీయ పక్షాలు వినూత్న ప్రచారాలతో ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం నాడు జిల్లా కాంగ్రెస్ నాయకులు మల్లిబాబు యాదవ్ కుమ్మరి వాళ్ళ ఇళ్ళల్లో సారెలు పట్టి కుం డలు చేయడం, కట్టలు కొట్టే వారి దగ్గర గొడ్డలితో కట్టెలు కొట్టడం లాంటి కార్యక్రమాల ద్వారా ఓటర్లను ఆకర్షిస్తూ ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కులవృత్తులకు అధిక ప్రాధాన్యత ఉండేదని, ఎప్పుడైతే కార్పొరేట్ పార్టీలు పరిపాలన చేస్తున్నాయో కులవృత్తులు నిర్లక్ష్యానికి గురి అయ్యాయని, సరైన జీవనోపాధి లేక పెద్దపెద్ద బడా కంపెనీల దగ్గర పనిచేయాల్సిన దుస్థితికి వచ్చిందని, గతంలో తెలంగాణ సెంటిమెంటుతో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ కూడా బిజెపి లాంటి పార్టీలకు వత్తాసు పలికి ప్రభుత్వ ఖజానాన్ని నిలువు దోపిడీ చేసిందని, మళ్లీ వాళ్ళ మాయ లో పడి మోసపోవద్దని, ఈ విషయాన్ని కమ్యూనిస్టు సోదరులు కూడా దృష్టిలో పెట్టుకుని అభివృద్ధికి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు అభ్యర్థి వెంకటలక్ష్మి, 12వ వార్డు అభ్యర్థి రంప రమ్య, 13వ వార్డు అభ్యర్థి మడుగు సాయి సుధ, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, ధనియా కుల హనుమంతరావు, రాశీ రెడ్డి జగన్నాథ్ రెడ్డి తోటకూరి శివయ్య, గింజల నర్సిరెడ్డి గుజ్జర్లపూడి రాంబాబు, నల్లమోతు లక్ష్మయ్య బంటు ఐలయ్య యాదవ్ పెద్దిని హరిబాబు, గుండెపాక కిరణ్ ఆముదాల శ్రీనివాస్, బాల ప్రసాద్, ఎర్రం కుమార్ ఇసుకపల్లి శ్రీనివాస్,





ఎ. మధు, కోపెల్ల రవి, గంగరాజు, శంకువార్ మోహన్, శంకువార్ రాజు, నన్నే బోయిన రవి, మద్ది జంపయ్య, వెంకన్న మరియు తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ విజయం కోసం గడపగడపకు

**ఖమ్మం ప్రతినిధి ,ఫిబ్రవరి 8 (భద్రాద్రి న్యూస్):** ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ ఇన్చార్జి రవాణా శాఖ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు వైరా మున్సిపాలిటీలో సిపిఎం సిపిఐ బలపరిచిన టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మాదినేని సునీత విజయం కోసం గడపగడపకి వెళ్లి బి ఆర్ ఎస్ పార్టీ కారు గుర్తుకి ఓటు వేయాలని కోరుతూ ప్రచారం చేస్తూ సునీత ప్రతి కుటుంబంలోని మహిళలకు బొట్టు పెడుతూ కారు గుర్తుకు ఓటేయాలని బాలెట్ నమూనాలో కారు గుర్తు నెంబర్ (3 ) కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటును వెయ్యాలని వివరించడం జరిగింది డివిజన్ ఇంచార్జి ఆర్యవైశ్య ప్రముఖులు ఖమ్మం కార్పొరేషన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్ మోహన్ రావు. టిఆర్ఎస్ పార్టీ నాయకుడు కట్టా నాగేశ్వరావు , పద్మావతి. వాసవి మాదినేని దుర్గాప్రసాద్. మిట్టపల్లి కిరణ్ .కొల్లా రాంబాబు. రంగా సత్యనారాయణ . మాడపాటి వెంకటేశ్వర్లు .రేగళ్ల ఆర్ వి. రావూరి సురేష్. మరియు ముఖ్య నాయకులందరూ పాల్గొనడం జరిగింది.



# కాంగ్రెస్‌లో కనుకుంట్ల రప్పా రప్పా

- గెలుపే లక్ష్యం గా అడుగులు
- రెండు చోట్ల అనుకూలత
- మెజారిటీ కోసం ఆరాటం
- డైలామా లో ప్రత్యర్థులు

**భద్రాద్రి కొత్తగూడెం. ఫిబ్రవరి 8: (భద్రాద్రి న్యూస్ )** ఆ దంపతులు ఇద్దరూ గతం లో మున్సిపల్ కౌన్సిలర్ లు చేసిన వారే. కానీ ఇప్పుడు కొత్త గా ఏర్పాటు చేసిన కార్పొరేషన్ లో అడుగు పెట్టడానికి సై అంటున్నారు.ఇంతకీ ఆ ఇద్దరు దంపతులు ఎక్కడ ఏ పార్టీ వారు అనుకుంటున్నారు. బూడిద గడ్డ అడ్డ వారి గడ్డ వారే కనుకుంట్ల దంపతులు. కుమారస్వామి,వెంకటరమణ కాంగ్రెస్ సిపిఐ పొత్తులు చర్చలు కాక ముందే వారికి మంత్రి పొంగులేటి ఆశీస్సులు పుష్కలంగా వున్నాయి.అందుకే వారికీ ఆ రెండు వార్డుల్లో రప్పా రప్పా అంటున్నారు. నామినేషన్ లు వెయ్యక ముందు నుండే ప్రచారాలు పూర్తి చేసి విజయం దిశగా అడుగులు





వేసేసారు.ఆ గెలుపు సునాయాసమే.

### మెజార్టీ కోసం ఆరాటం

కొత్తగూడెం బూడిదగడ్డ లో 10,49 వార్డుల్లో ఇద్దరూ పోటీ చేస్తున్నారు.అక్కడ సిపిఐ తో తలపడుతున్నారు.సిపిఐ కీ స్థానిక ఎమ్మెల్యే బలం వున్నా అధికారం మాది మావల్లే పనులు అవుతాయని సవాల్ విసురు తున్నారు. ప్రచారం లో ప్రత్యార్థులకు చుక్కలు చూపిస్తున్నారు. మీరు చెయ్యని పనులు డబ్బులు తీసికోకుండా ఉచితం గా పథకాలు అందరికి చేరిపిస్తా అని హామీ కూడా ఇచ్చేసారు. దీంతో బస్తి వాసులు కాంగ్రెస్ కు జై కొడుతున్నారు.మంత్రి పొంగులేటి. ఎంపీ రఘురామ్ రెడ్డి. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సైతం ఇప్పటికే ప్రచారం చేసేసారు. ఇక గెలుపు ప్రకటనే తరువాయి అన్నట్లు గా వుంది ఆ దంపతులు సక్సెస్ మంత్రం..అందుకే అక్కడ గెలుపు సులువే అని పరిశీలకులు సైతం ఒకే చెప్పేసారు.

### డైలామాలో ప్రత్యార్థులు:

ప్రచారం లో దూసుకుపోతున్న కుమార్ దంపతులకు ఆ గడ్డ పై మంచి పేరు కూడా వుంది.. అందుకే ఎర్ర జెండా పార్టీ పై



పోటీ చేసి కాంగ్రెస్ కు జై కొట్టాలని చూస్తున్నారు.దీంతో ప్రత్యార్థులు డైలామా లో పడినట్లు సమాచారం. వారికి కూడా గెలుపు ధీమా వున్నా కొంచెం జాగ్రత్తగానే గ్రౌండ్ వర్క్ చేస్తున్నారు.ఏది ఏ మన్నా కుమార్ గెలుపు సులువే నంటున్నారు బస్తీ జనం.

## డాక్టర్ రామచంద్రనాయక్ గెలుపుకై గడపగడపకు ప్రచారం





**పాల్వంచ, ఫిబ్రవరి 8( భద్రాద్రి న్యూస్):** కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా 48వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రామచంద్రనాయక్ గెలుపు కోసం గడపగడపన ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ తో కలిసి ప్రచారం నిర్వహించిన 48వ డివిజన్ ఇంచార్జ్ లావుడ్య పూర్ణ . ఈ కార్యక్రమంలో అశ్వాపురం సర్పంచ్ సదర్ లాల్ , ఖదీర్ , రాకేష్ , భీమా , యాకయ్య ,, వంకుదోత్ సురేష్ , మురళి , రాజేష్ తోపాటు అనేకమంది మహిళలు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by CHENGAPONGUSAIDULU,and printed at KAKATI BABU PRINTERS H No.4-10.Telagarama varam,Laximidevipally, Kothagudem -507101,Dist .Bhadradri kothagudem, Telangana. And Published At HNo. DA-416,Babu camp,chunchupalli (M), Kothagudem-507101,Dist Bhadradri kothagudem, Telangana.Editor: CHENGAPONGU SAIDULU. RNI TELTEL 2023/90682Call No.6302329046